

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV
STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 06 | సంచిక 162 | ఎడిటర్ : బరిగెల శివ | శుక్రవారం 09, మే 2025 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాబ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్


# సందేహాలొద్దు








**ఆపరేషన్ "సింధూర్ "పై సందేహాలొద్దు**

**ఆత్మగౌరవం రక్షించబడ్డాకే శాశ్వత పరిష్కారం జరగాలి**

**గొడవలు సృష్టించి పెంచి పోషిస్తున్నది ఉగ్రవాద సంస్థలే**

**పహాల్గాం దాడిలో సామాన్యుల ప్రాణాలు తీశారు**

**శాంతి మార్గంలో ఉన్న భారత్ ను రెచ్చగొట్టారు**

**భారత్ లోని ప్రధాన నగరాలపై ఉగ్రవాదుల కన్ను**

**దెబ్బకు... దెబ్బ.... దాడులకు ప్రతి దాడులు భారత సైన్యం పోరాట పటిమ అద్భుతం**

**భారత సైనికులు ప్రాణాలను లెక్కచేయకుండా పోరాడుతున్నారు**

**అధునాతన యుద్ధంలో అలుపెరుగని యుద్ధ సాహసవంతులు భారత సైనికులు**

**ఇకనైనా రెచ్చగొట్టడం మానే విధంగా ముందుకు రావాలని ఉగ్రవాద సంస్థలకు ప్రపంచ దేశాల సూచన**

**ఉగ్రవాద సంస్థలకు ఆశ్రయమిస్తే ఇంతకు ఎక్కువ అనుభవిస్తారు : డాక్టర్ బరిగెల శివ**

డాక్టర్ బరిగెల శివ
జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్

**హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)**

ఉగ్రవాద సంస్థలపై దాడులు నిర్వహిస్తుండడాన్ని భారతదేశ ప్రజలు ముమ్మాటికి తప్పు పట్టరాదని డాక్టర్ బరిగెల శివ స్పష్టం చేశారు.సామాన్యుల ప్రాణాలను కిరాతకంగా హతమార్చిన ఉగ్రవాదులను కనికరించొద్దన్నారు.ఉగ్రవాద సంస్థలు దాడులకు రెచ్చగొట్టడం ఇదేమి కొత్త కాదన్నారు.1971 నుండి మొదలుకొని నేటి వరకు అనేకసార్లు పాకిస్తాన్ కు చెందిన టెర్రరిస్టులు భారత్ సైన్యంపై దాడులను నిర్వహిస్తూనే ఉన్నారన్నారు.ప్రపంచవ్యాప్తంగా ఉగ్రవాద సంస్థలు ఎక్కువగా పాకిస్తాన్ ప్రాంతానికి చెందినవిగా గుర్తించబడుతున్నాయన్నారు. ప్రపంచ దేశాల్లోనే అత్యంత ధనికమైన దేశంగా పేరుపొందిన అమెరికా దేశాన్ని 2011లో భయంకరంగా దాడి చేసింది ఉగ్ర వాద సంస్థేనన్నారు.భారత సరిహద్దుల్లో విధులు నిర్వహిస్తున్న భారత సైనికులకు ప్రపంచవ్యాప్తంగా పేరుందన్నారు. ప్రపంచవ్యాప్తంగా ప్రాణం విలువ తెలియని సంస్థ ఏదైనా ఉందంటే అది ముమ్మాటికి ఉగ్రవాద సంస్థేనన్నారు.సామాన్యుల ప్రాణాలతో చెలగాటలాడుతున్న ఉగ్రవాద సంస్థలు ఎన్నిటికైనా ప్రమాదమేనన్నారు.దాడులు జరుగుతున్న ప్రతీసారి

- మిగతా 2లో..




# పేదల ఇళ్లు కూల్చడం హైడ్రా లక్ష్యం కాదు

**హైదరాబాద్ నగరాన్ని కాపాడుకోవాల్సిందే**

**చెరువులను కబ్జా చేసిన వారిని వదిలి పెట్టేది లేదు**

**హైడ్రా పోలీస్ స్టేషన్ ప్రారంభంలో సిఎం రేవంత్**

**హైదరాబాద్,మే8(జై భీమ్ న్యూస్):**

హైడ్రా అంటే కొందరికి కడుపు మంట అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు. అందుకే హైడ్రాపై కొందరు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. హైడ్రా అనేది పేదల ఇళ్లు కూల్చడానికి కాదని.. ఆక్రమణదారులను అడ్డుకోవడానికేనని ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. మన పూర్వీకులు ఇచ్చిన చెరువులను కాపాడుకోవాలని ఈ సందర్భంగా ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు. చెరువులు కనుమరుగైతే మన మనుగడ ఉండదని ఆందోళన వ్యక్తం చేశారు. 450 ఏళ్ల చరిత్ర

- మిగతా 2లో..


# మెడికల్ కాలేజీ ద్వారా పేదలకు ఉచిత వైద్యం

**వైద్య సేవల కోసం భారీగా నిధుల వెచ్చింపు**

**ఖమ్మంలో మెడికల్ కాలేజీ నిర్మాణానికి శంకుస్థాపన**

**పాల్గొన్న నలుగురు మంత్రులు**

2



# శ్రీసిటీలో ఎల్జీ ఎలక్ట్రానిక్స్‌శంకుస్థాపన

**ఆవిష్కరణలు పెట్టుబడులతో భవిష్యత్‌కు బాటలు**

**కార్యక్రమంలో మంత్రి లోకేశ్ వెల్లడి**

5




# పాక్ డ్రోన్ దాడులను తిప్పికొట్టిన రక్షణశాఖ

**లాహోర్‌లోని ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థ ధ్వంసం**

**పాక్ రక్షణ వ్యవస్థను లక్ష్యంగా చేసుకుని దాడులు**

**భారత్‌లో పలు ప్రాంతాల్లో పాక్ డ్రోన్ దాడులు**

**సమర్థంగా తిప్పికొట్టిన రోణ దళాలు**

**ఆయా ప్రాంతాల్లో డ్రోన్ శకలాల సేకరణలో అధికారులు**

**భారత్ దాడులతో బెంబేలెత్తుతున్న పాక్**

5



# తెలంగాణ పర్యాటకానికి పెద్దపీట

**అందాల పోటీల నేపథ్యంలో ప్రత్యేక ఏర్పాట్లు**

**ఆయా ప్రాంతాలను సందర్శించేలా కార్యక్రమాలు**

వివరాలు 5లో

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE
Jai Bheem TV STRUGGLE FOR JUSTICE సామాన్యుడి ఆయుధంగా

# సందేహాలొద్దు

మొదటి పేజీ తరువాయి

సామాన్యుల ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయన్నారు.అనేక సార్లు భారత్ పై పాకిస్తాన్ కు చెందిన ఉగ్రవాద సంస్థలు క్రూరమైన దాడులు నిర్వహించి సైనిక బలగాలను ప్రాణనష్టం చేయడమే కాకుండా పలు ప్రాంతాల ఆస్తులను ధ్వంసం చేసినప్పటికిని భారత్ ఎన్నోసార్లు ఓపిక పట్టిందన్నారు. మితిమీరిన విశ్వాసంతో ఉగ్రవాద సంస్థలు భారతదేశంపై దాడులకు ఎగబడుతూ భారత సైన్యంతో పాటు చివరకు సామాన్యుల ప్రాణాలను తీసేస్తాయికి దిగజారడం వల్లనే ఆపరేషన్ సింధూర్ ప్రయోగిస్తూ భారత వైమానిక దళాలు ఉగ్రవాద సంస్థలను ధ్వంసం చేశాయన్నారు. 370 జీవోను రద్దుపరిచి కాశ్మీర్ ప్రాంతాన్ని భారత్ అంతర్భాగంలో కలుపుకున్నందువలన ఉగ్రవాదులు పలుమార్లు దాడులకు ఎగబడుతున్నారన్నారు. 370 జీవో రద్దయేవరకు కాశ్మీర్పై పాకిస్తాన్ సంపూర్ణ ఆధిపత్యం చెలాయించే వారన్నారు. కాశ్మీర్ తో మొదలైన పంచాయితీ దాడులకు దారి తీయడం ఉగ్రవాద సంస్థలను ఉసిగొల్పడం చివరకు సామాన్యుల ప్రాణాలను తీసే స్థాయికి రావడం అనేది భయంకరమైన కుట్రలతో కూడిన మూర?త్వమన్నారు. 370 జీవో రద్దు చేసుకొని కాశ్మీర్ ప్రాంతాన్ని భారతదేశంలో కలుపుకున్నప్పటికిని ప్రస్తుతం ఆపరేషన్ సింధూర్ భారత సైన్యం దాడులు నిర్వహించిన తొమ్మిది ఉగ్రవాద సంస్థలు కాశ్మీర్ అంతర్భాగంలోనే ఉన్నట్లుగా సైనిక దళాలతో పాటు దేశ ప్రజలు భావిస్తున్నారన్నారు. కాశ్మీర్ ప్రాంతాన్ని కొంత భాగం చైనా ఆక్రమించుకోగా మరి కొంత భాగం పాకిస్తాన్ ఆక్రమించుకున్నదని సరిహద్దుల ప్రాంతాల్లో జీవిస్తున్న పాకిస్తాన్ చైనా ప్రాంతాలు వెల్లడిస్తున్నాయన్నారు. అయినప్పటికీ ఏ ఒక్కరోజు భారతదేశ సైనికులు వాళ్ల స్థావరాలపై ప్రత్యక్షంగా గాని పరోక్షంగా గాని దాడులు నిర్వహించలేదన్నారు. భారతదేశ అంతర్భాగమైన కాశ్మీర్లో జీవిస్తూ స్థావరాలు ఏర్పరచుకొని కొంతమేర పాకిస్తాన్ కొంతమేర చైనా లబ్ధి పొందుతున్నప్పటికిని కాశ్మీర్ ప్రాంతంలోనే ఉగ్రవాద సంస్థలు స్థావరాలుగా ఏర్పడుతూ భారతదేశాన్ని నైతికంగా దెబ్బతీయటమే కాకుండా కుట్రపూరితంగా సమయం సందర్భం లేకుండా దాడులు నిర్వహిస్తుండడం భారత సైనిక దళాలు పసిగట్ట లేకపోతున్నాయి అనుకోవడం పచ్చి దుర్మార్గమన్నారు. సామాన్యులైన,అమాయకులను 28 మంది భారతీయులను అకారణంగా చంపినందుని భారత సరిహద్దుల్లో ఉన్న సైనిక దళాలతో పాటు కేంద్ర ప్రభుత్వం ఇంతటి ప్రతిష్టాత్మకంగా ప్రతిదాడులకు పాల్పడి ఉగ్రవాద సంస్థలపై దాడులు చేసాయన్నారు. పరిస్థితులు ఏవైనా పరిణామాలు ఏమైనా సరిహద్దు లోపల చొరబడి దాడులు నిర్వహించినది మాత్రం ముమ్మాటికి ఉగ్రవాదులు అయినప్పుడు అలాంటి వాళ్లను క్షమించరాని నేరగాళ్ళుగా పరిగణించాల్సిందేనని ఒక్కానించి చెప్పారు.





భారత సైన్యం తట్టుకోలేని పరిస్థితిలో మాత్రమే ప్రతి దాడులు నిర్వహించినట్లుగా ప్రపంచ దేశాలన్నీ స్పష్టంగా విశ్వసిస్తూ నమ్ముతున్నాయన్నారు. ఒకటి రెండు దేశాలు ఉగ్రవాద సంస్థలకు సహకరించినంత మాత్రాన భారతదేశానికి భారత సైన్యానికి పెద్దగా ఒరిగిందేమీ లేదన్నారు. భారత సరిహద్దుల్లో భారతదేశ సైన్యం ఎలాంటి త్యాగానికైనా సిద్ధపడిందని దేశ రక్షణ కోసం సామాన్య ప్రజల రక్షణ కోసం ఎంతటి పోరాటంలోకైనా వెనుకాటది లేదని భారత సైన్యం ప్రతిభ వెల్లడిస్తుందన్నారు. సైనిక దళాలను సైనిక అధికారులను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయడంలో కేంద్ర ప్రభుత్వం అధినాతనమైన ప్రణాళికలను ఉపయోగిస్తుందన్నారు. ఇప్పటికే భారత దేశంలోని ప్రధాన నగరాలపై ప్రధాన టూరిస్ట్ ప్రాంతాలపై ఉగ్రవాదులు కన్నేసి ఉన్నట్లుగా ఇంటలిజెన్స్ నిగా వర్గాలు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నాయన్నారు. తాడోపేడో తేల్చుకునే వరకు దేశంలోపల నిశ్శబ్దమైన వాతావరణం ఐకమత్యం కనపరచాలని దేశ ప్రజలకు పిలుపునిచ్చారు. కాశ్మీర్ ప్రాంతాన్ని ఆక్రమించుకోవడమే కాకుండా అడ్డగోలుగా అక్రమంగా దాడులు నిర్వహిస్తుండడానికి పూర్తిగా తప్పు పట్టారు. ఇటేటు రమ్మంటే ఇల్లంత నాదే అన్నట్టుగా యుద్ధ వాతావరణం తలపించబడే విధంగా ఉగ్రవాదులు ఉగ్రవాద సంస్థలు దాడులను ప్రేరేపించడం భారతదేశ సైనిక బలగాలు తీవ్రంగా పరిగణిస్తున్నాయన్నారు. ఇంకా పెను ప్రమాదాలు సంభవించక ముందే ఇకనైనా బుద్ధి తెచ్చుకొని స్వక్రమంగా మేలిగితే తప్ప భారత సైన్యాన్ని గాని భారత ప్రభుత్వాన్ని గాని రెచ్చగొట్టే విధంగా ప్రయత్నాలు చేస్తే పరిణామాలు ఊహించని రీతిగా తీవ్రస్థాయిలో అనుభవించాల్సి ఉంటుందని ఉగ్రవాదులకు ఉగ్రవాద సంస్థలకు దేశ ప్రజల తరఫున ప్రభుత్వాల తరఫున భారత సైన్యం తరఫున హెచ్చరిస్తున్నామన్నారు. మేధావుల సమాలోచనలు భారత సైనిక దళాలను బలపరిచేదిగా ధైర్యపరిచేదిగా సంపూర్ణ సహకారం అందించే విధంగా ఉండాలి గాని కేంద్ర ప్రభుత్వాన్ని భారత సైనిక దళాలను వ్యతిరేకించే విధంగా గాని అసహనాన్ని ప్రదర్శించే విధంగా గానీ అలసత్వంతో కూడిన మాటలను మాట్లాడొద్దని హితువు పలికారు. ఉగ్రవాదుల సంస్థలను ధ్వంసం చేసినప్పుడు దేశమంతా ఐక్యతను చాటి చెప్పిందన్నారు. ఎలాంటి పరిస్థితులనైనా ఎలాంటి దాడులనైనా ఎదుర్కోవడానికి భారత సైనిక దళాలు ఎప్పటికప్పుడు సిద్ధంగా ఉండాలని దానితోపాటు కేంద్ర ప్రభుత్వానికి ఇలాంటి కష్ట కాలంలో దేశ ప్రజలందరూ అండగా నిలవాలని పిలుపునిచ్చారు. పార్టీలకతీతంగా కులాలకు అతీతంగా మతాలకతీతంగా జాతులకు అతీతంగా రాజకీయాలకు అతీతంగా దేశ రక్షణ కోసం పాటుపడుతున్న భారత సైనిక దళాల స్వీయ రక్షణలో భాగంగా కొనసాగిస్తున్న యుద్ధ పోరాటాలను 100 శాతం సమర్థించాల్సిందేనంటూ స్పష్టం చేశారు. లేదంటే ఉగ్రవాదుల దాడులు భారత సరిహద్దులోనే కాకుండా దేశం లోపల కూడా చొరబడే ఆస్కారాలు పుష్కలంగా ఉంటాయన్నారు. భారతదేశాన్ని రక్షించడంలో భారత సైనిక బలగాలు కష్టపడుతున్న తీరు పట్ల 150 కోట్ల జనం హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు.భారత సైనిక బలగాలకు అండగా నిలుస్తూ భారతదేశాన్ని కాపాడుకుందామని కోరినారు.

# పేదల ఇళ్లు కూల్చడం హైడ్రా లక్ష్యం కాదు





మొదటి పేజీ తరువాయి

ఉన్న హైదరాబాద్‌ను కాపాడుకునేందుకు.. హైడ్రా ఉపయోగపడుతుందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి విశ్వాసం వ్యక్తం చేశారు. గురువారం హైదరాబాద్‌లోని బుద్ధ భవన్‌లో తొలి హైడ్రా పోలీస్‌స్టేషన్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. చెరువులను ఆక్రమించిన వారు ఎంత పెద్దవారైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఎవరేమనుకున్నా కూల్చివేతల విషయంలో మాత్రం హైడ్రా వెనక్కి తగ్గేది లేదని తెలిపారు. వర్షం వస్తే చెన్నై, ముంబై మహానగరాల పరిస్థితి ఏంటో చూస్తున్నామని ఆయన సోదాహరణగా వివరించారు. కాలుష్యంతో ఢిల్లీ విలవిల్లాడుతోంది.. ఈ పరిస్థితికి మానవ తప్పిదాలే కారణమని ఆయన పేర్కొన్నారు. మంచి పరిపాలన అందించేందుకు గడిచిన 76 ఏళ్లలో.. రాజ్యాంగాన్ని 100 సార్లకుపైగా సవరించుకున్నామని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ గుర్తు చేశారు. నగరాభివృద్ధి కోసం గత సీఎంలు ఎన్నో చట్టాలు చేశారన్నారు. 1908లో హైదరాబాద్‌లో వచ్చిన వరదలు చూసి.. అప్పటి నిజాం నవాబు కన్నీరు సైతం పెట్టు-కున్నారని సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. అనంతరం హైడ్రా పోలీస్ స్టేషన్‌ను సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా హైడ్రా వెబ్‌సైట్‌ను ఆయన ప్రారంభించారు. అలాగే 122 హైడ్రా వాహనాలను ఆయన జెండా ఊపి ప్రారంభించారు. హైడ్రా కమిషనర్ రంగనాథ్ మాట్లాడుతూ.. హైడ్రా తొమ్మిదిన్నర నెలల్లో ప్రజలకు మరింత చేరువైందన్నారు. ఇరిగేషన్, రెవెన్యూ, మున్సిపల్, పోలీస్ శాఖకు సంబంధించిన అధికారాలు.. హైడ్రా పోలీస్ స్టేషన్ ద్వారా కల్పించారన్నారు. వివిధ సందర్భాల్లో ఈ అధికారాలు తమకు ఉపయోగపడతాయని తెలిపారు. సీఎం ఏ ఉద్దేశ్యంతో హైడ్రాను ప్రారంభించారో.. అదే ఉద్దేశ్యంతో ఈ సంస్థ పని చేస్తుందని వివరించారు. సామాజిక బాధ్యతతో హైడ్రా ముందుకు వెళ్తుందని చెప్పారు. అసెస్ట్ ప్రొటెక్షన్ మాత్రమే కాకుండా.. డిజాస్టర్ రెస్పాండ్స్ కూడా సరైన అధికారులతో హైడ్రా పని చేస్తుందని ఆయన స్పష్టం చేశారు.సాంకేతిక పరిజ్ఞానం కూడా పెద్ద ఎత్తులో వాడుతూ ఎఫ్‌టీ-ఎల్ పరిధి గుర్తిస్తున్నామన్నారు. హైడ్రా పోలీస్ స్టేషన్ ఏర్పాటు- ద్వారా ల్యాండ్ గ్రేబింగ్, చీటింగ్, ఫోర్జరీ చేసే వారిపై చర్యలు తీసుకోనే అవకాశం దక్కిందన్నారు. ప్రజల ఆకాంక్ష మేరకు హైడ్రా ఇలాగే ముందుకు వెళ్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. హైడ్రా పోలీస్ స్టేషన్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, జీహెచ్‌ఎంసీ మేయర్ జి. విజయలక్ష్మితోపాటు-పలువురు ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# అమెరికా-బ్రిటన్ వాణిజ్య ఒప్పందంపై నేడు చర్చ

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బ్రిటన్ తో వాణిజ్య ఒప్పందాన్ని ప్రకటించనున్నారని అమెరికా మీడియా పేర్కొంది. గొప్పదైన, అత్యంత గౌరవప్రదమైన దేశంతో అమెరికా "పెద్ద వాణిజ్య ఒప్పందం" కుదుర్చుకోబోతున్నదని డొనాల్డ్ ట్రంప్ బుధవారం ప్రకటించారు. వైట్ హౌస్‌లోని ఓవల్ కార్యాలయంలో ఉదయం 10:00 గంటలకు సమావేశంలో ఈ ఒప్పందాన్ని ప్రకటిస్తానని ఆయన చెప్పారు. అయితే ఆ దేశం ఏమిటన్నది అమెరికా మీడియా నేడు తెలిపింది. గత నెలలో అమెరికా వాణిజ్య భాగస్వాములపై ? ట్రంప్ భారీ సుంకాలను విధించారు. తాత్కాలికంగా నిలిపివేసిన వాటిపై వాణిజ్య ఒప్పందాల చర్చలకు అనుమతించనున్నారు. బ్రిటన్‌తో అమెరికా వాణిజ్య ఒప్పందం ఖరారు అయిందా లేదా రెండు దేశాలు తదుపరి చర్చలకు లోబడి ఉండే ఒప్పందం కోసం ఒక ఫ్రేమ్‌వర్క్‌ను ప్రకటిస్తాయా అనేది స్పష్టంగా లేదని టైమ్స్ పేర్కొంది.

# మద్యం స్కామ్ కేసులో నిందితులకు షాక్

**ధనుంజయ్ రెడ్డి తదితరకుల బెయిల్ తిరస్కరణ**

**విచారణ ఈ నెల 13కు వాయిదా వేసిన సుప్రీం**

**న్యూఢిల్లీ,మే8(జై భీమ్ న్యూస్):**

ఏపీ లిక్కర్ స్కాంలో నిందితులకు సుప్రీం కోర్టు షాక్ ఇచ్చింది. ఈ కేసులో నిందితులు కృష్ణమోహన్ రెడ్డి, ధనుంజయ రెడ్డి, బాలాజీ గోవిందప్పలకు మధ్యంతర రక్షణ ఇచ్చేందుకు సుప్రీం ధర్మాసనం నిరాకరించింది. ఈ ముగ్గురికి ఏపీ హైకోర్టులో చుక్కెదురైన విషయం తెలిసిందే. ఈ కేసులో వీరికి ముందస్తు బెయిల్ ఇచ్చేందుకు ఏపీ హైకోర్టు నిరాకరించింది. దీంతో హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ నిందితులు సుప్రీంలో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై గురువారం సుప్రీం కోర్టులో విచారణ జరిగింది. ఈ ముగ్గురికి మధ్యంతర రక్షణ ఇచ్చేందుకు సుప్రీం ధర్మాసనం నిరాకరిస్తూ.. తదుపరి విచారణను ఈనెల 13కు వాయిదా వేసింది. ఈ కేసు మొదలైనప్పుడే ఈ ముగ్గురు కూడా ముందస్తు బెయిల్ కోసం సుప్రీం కోర్టుకు వచ్చారు. అయితే దీనికి సంబంధించిన కేసు హైకోర్టులో పెండింగ్‌లో ఉన్నందున.. అక్కడ న్యాయస్థానం తీర్పు ఇచ్చిన తర్వాత ఇక్కడకు రావాలని సుప్రీం న్యాయమూర్తి జస్టిస్ పార్థివాలా, జస్టిస్ మహాదేవన్‌తో కూడిన ధర్మాసనం ఆదేశాలు చేసింది. ఈ క్రమంలో బుధవారం ఈ ముగ్గురు నిందితులు వేసిన పిటిషన్‌పై ఏపీ హైకోర్టులో విచారణకు వచ్చింది. కానీ వీరికి బెయిల్ ఇచ్చేందుకు హైకోర్టు ధర్మాసనం నిరాకరించింది. దాంతో ఈరోజు సుప్రీం కోర్టు ముందుకు వచ్చిన ముగ్గురు నిందితులు.. హైకోర్టు నిరాకరించినందుకు తమకు మధ్యంతర బెయిల్ ఇవ్వాలని వినతి చేశారు. ఏపీ హైకోర్టులో వీరికి బెయిల్ ఇచ్చేందుకు నిరాకరించినందున.. హైకోర్టులో పెండింగ్‌లో ఉండగానే సుప్రీంలో దాఖలైన ఈ పిటిషన్ నిరర్థకమైందని ఏపీ ప్రభుత్వం తరపున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. ఈ క్రమంలో గతంలో వేసిన పిటిషన్‌ను సవరణ అయినా చేయాలి లేదా కొత్త పిటిషన్ అన్నా దాఖలు చేయాలని.. అంతవరకు దీనిని అనుమతించవద్దని ముకుల్ రోహత్గీ చెప్పారు. రోహత్గీ వాదనలతో ఏకభవించిన కోర్టు.. గతంలో వేసిన పిటిషన్‌ను సవరించి మరో పిటిషన్‌ను దాఖలు చేసుకోవచ్చని సుప్రీం కోర్టు తెలిపింది. తదుపరి విచారణను ఈనెల 13కు వాయిదా వేసింది. అయితే 13 వరకు తమను అరెస్ట్ చేయకుండా మధ్యంతర రక్షణ కల్పించాలని ముగ్గురి తరపున వాదించిన న్యాయవాదులు ధర్మాసనాన్ని కోరారు. కానీ మధ్యంతర రక్షణ కల్పించేందుకు కూడా సుప్రీం కోర్టు నిరాకరించింది. అప్పటి వరకు మిమ్మల్ని మీరే కాపాడుకోవాలని ధర్మాసనం తేల్చిచెప్పింది. మధ్యంతర బెయిల్‌పై మళ్లీ పిటిషన్ దాఖలు చేసిన తర్వాత 13వ తేదీన సుప్రీం కోర్టు విచారణ జరిపి మధ్యంతర బెయిల్‌పై నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.

# మెడికల్ కాలేజీ ద్వారా పేదలకు ఉచిత వైద్యం

**వైద్య సేవల కోసం భారీగా నిధుల వెచ్చింపు**

**ఖమ్మంలో మెడికల్ కాలేజీ నిర్మాణానికి శంకుస్థాపన**

**పాల్గొన్న నలుగురు మంత్రులు**

**ఖమ్మం,మే8(జై భీమ్ న్యూస్):**

ప్రభుత్వ మెడికల్ కళాశాల ద్వారా పేదలకు అన్ని రకాల సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు ఉచితంగా అందుతాయని,ఖమ్మం మెడికల్ కళాశాల భవన నిర్మాణాలకు శంకుస్థాపన చేయటం చాలా సంతోషంగా ఉందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని, ఈ ప్రభుత్వం దొరల కోసమో పాలకుల కోసమో పని చేసే ప్రభుత్వం కాదని అన్నారు. 9065 సీట్లలో వైద్య విద్యను అందజేస్తున్నామని, కాంగ్రెస్ ప్రభుత్వం విద్య వైద్యానికి ప్రత్యేకంగా నిధులు కేటాయించామని అన్నారు. పది సంవత్సరాలు బీఆర్ఎస్ ప్రభుత్వం రూ. 5,950 కోట్లు- ఖర్చు చేస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ఒక్క ఏడాదిలో రూ. 11,482 కోట్లు- ఖర్చు చేసిందన్నారు. వరంగల్‌లో సభ పెట్టి అడ్డగోలు మాటలు మాట్లాడిన వారికి ఈ లెక్కలు తెలియాలని చెబుతున్నానని అన్నారు. 90 లక్షల కుటుంబాలకు రూ. 10 లక్షల వరకూ లబ్ధి చేకూర్చి వైద్యం అందించామని తెలిపారు. గత ప్రభుత్వం గాలికి వదిలేస్తే రాజీవ్ ఆరోగ్య శ్రీ పెండింగ్ బిల్లులు అన్నీ క్లియర్ చేస్తున్నామని ఆయన అన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం గాలికి వదిలేసిన వైద్య రంగాన్ని గాడిన పెడుతున్నామని భట్టి విక్రమార్క తెలిపారు.నగరంలోని ప్రభుత్వ వైద్య కళాశాల భవన నిర్మాణానికి గురువారం డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ.. తెలంగాణలో విద్యా వైద్య రంగాలపై సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ పెట్టారన్నారు. ప్రపంచంతో పోటీపడేలా విద్యా వైద్య రంగాలపై ప్రభుత్వం చర్యలు చేపట్టిందని అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగానే ఉన్నా మౌలిక సదుపాయాలు కల్పనకు ప్రాధాన్యం ఇస్తున్నారని తెలిపారు. ఖమ్మం ప్రభుత్వ మెడికల్ కాలేజ్ భవన సముదాయ నిర్మాణానికి శంకుస్థాపనలో పాల్గొన్న మంత్రులకు సీఎం రేవంత్ రెడ్డికి ప్రజల పక్షాన మంత్రి తుమ్మల ధన్యవాదాలు తెలిపారు. ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా నాగపూర్, అమరావతి నేషనల్ హైవే పక్కన మెడికల్ కాలేజ్ నిర్మాణం జరుగుతుందన్నారు. ఖమ్మంలో రూ. 130 కోట్లతో అద్భుతమైన మెడికల్ కళాశాల నిర్మాణం జరుగుతోందని అన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యానికి గురైన విద్య, వైద్య ఆరోగ్యశాఖ శాఖలకు కాంగ్రెస్ ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. గత ప్రభుత్వం మొండి గోడలతో వదిలి వెయ్యి కోట్ల బిల్లులు పెండింగ్ పెట్టిన అన్నిటినీ క్లియర్ చేస్తున్నామన్నారు. విద్య వైద్య రంగాలకు కాంగ్రెస్ ప్రభుత్వం మెడికల్ కళాశాల నిర్మాణాన్ని పూర్తి చేస్తుందన్నారు. అన్ని రకాల మౌలిక వసతులతో మెడికల్ కళాశాల నిర్మాణం పూర్తి చేయబోతు న్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. మా అందరికీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదర్శమని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. రూ. 130 కోట్లతో ఖమ్మంలో మెడికల్ కళాశాల నిర్మాణం జరుగుతోందని, గోదావరి పరివాహక ప్రాంతంలో ఆరోగ్యశాఖ ప్రైమరీ హెల్త్ సెంటర్లు ఏర్పాటు- చేస్తున్నామన్నారు. 16 నెలల పాలనలో వరంగల్, కరీంనగర్, ఖమ్మం జిల్లా ప్రజలకు సూపర్ స్పెషాలిటీ- వైద్య సేవలు అందించేందుకు కృషి జరుగుతోందన్నారు. తర్వలోనే ఖమ్మంకు ఆర్గాన్ రిట్రీ-వర్ సెంటర్ ఏర్పాటు- చేస్తున్నామని, వరంగల్‌లో రూ. 39 కోట్లతో రీజినల్ క్యాన్సర్ సెంటర్ ఏర్పాటు- చేస్తామని తెలిపారు. అలాగే ఖమ్మంలో వ్యాస్కులర్ యాక్సెస్ సెంటర్‌ను ఏర్పాటు- చేస్తున్నామన్నారు. అన్ని గ్రామాలకు అంబులెన్స్ సౌకర్యం కల్పిస్తున్నామన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వర రావు కోరిక మేరకు నర్సింగ్ కళాశాల ఏర్పాటు- చేస్తున్నామని దామోదర రాజనర్సింహ స్పష్టం చేశారు. మిడ్ వైఫరీ కోర్సులు విద్యార్థులకు అందుబాటు-లో ఉంచబోతున్నామని, పేద వారికి వైద్యం అందుబాటు-లో ఉండాలని మంత్రి దామోదర అభిప్రాయం వ్యక్తం చేశారు.

సంపాదకీయం

# పద కవితా పితామహుడు

దక్షిణా పథాన భజన సాంప్రదాయానికి, పద కవితా శైలికి ఆద్యుడు, ఆరాధ్యుడు. అన్నమయ్య లేదా తాళ్ళపాక అన్నమాచార్యులు (మే 9, 1408 – ఫిబ్రవరి 23, 1503) తెలుగు సాహితీ చరిత్రలో లభించిన ఆధారాల ప్రకారం మొదటి వాగ్గేయకారుడు. త్యాగయ్య, క్షేత్రయ్య, రామదాసు వంటి సంకీర్తనా చార్యులకు మార్గ దర్శకుడైన, భక్తి, సాహిత్యం, సంగీతం, శృంగారం భావ లాలిత్యంతో నిండిఉన్న అన్నమయ్య పాటలు, పదాలు, పద్యాలు తెలుగు సంస్కృతికి ప్రతిరూపాలుగా నిలుస్తున్నాయి. తెలుగు సంస్కృతితో విడదీయరాని బంధాన్ని ఏర్పరచు కున్నాయి. ఆధ్యాత్మిక పదాలు, శృంగార గీతాలు, తుమ్మెదల, గొబ్బిళ్ళ పాటలు, శతకాలు, అన్నమయ్య విరచిత, 32 వేల ఆశుకవితా రూపాలలో చాలా వరకు లభ్యాలై, ప్రజల నోళ్లలో నానుతునే ఉన్నాయి. కన్నడ వాగ్గేయకారుడు "పురందరదాసు" అన్నమయ్యను, ఏడుకొండల స్వామి అవతారంగా ప్రశంసిస్తే, మహావిష్ణువు ఖడ్గమైన నందకం అంశతో అన్నమయ్య జన్మించాడని, శ్రీ వైష్ణవ సాంప్రదాయ ఆచరణుల నమ్మకం. అన్నమయ్య మనుమడు తాళ్ళపాక చిన్నన్న రాసిన "అన్నమయ్య చరితం" ద్విపద కావ్యం ద్వారా ఆయన సమాచారం లభిస్తున్నది. క్రీస్తుశకం పదవ శతాబ్దిలో, నేటి కర్నూలు జిల్లాలోని ప్రాంతాలను నందుడనే రాజు పాలించగా, ఆ రాజు కాశీయాత్ర సమయాన, కాశీలో కొందరు వైదిక బ్రాహ్మణులు పరిచయం కాగా, కొన్ని బ్రాహ్మణ కుటుంబాలు ఆంధ్ర దేశానికి తరలి వచ్చి స్థిరపడగా, తీసుకొని రాబడిన వారు వైదీకులు అయినందున, నంద వైదీకులుగా ప్రచారం పొందినట్లు, అన్నమయ్య అదే కోవకు చెందిన వారై, "తాళ్ళపాక గ్రామం" ఇంటి పేరుగా కలిగి ఉన్నారని ప్రచారం ఉంది. వైశాఖ మాసం విశాఖ నక్షత్రంలో శుభ లగ్నాన, మూడు గ్రహాలు ఉచ్ఛ స్థితిలో ఉండగా, నారాయణ సూరి – లక్కమాంబలకు "నందకం" అంశమున సర్వధారి సంవత్సర వైశాఖ శుక్ల పౌర్ణమి నాడు 1408 మే 9న అన్నమయ్య ఉదయించారు. నారాయణ మూర్తి పరబ్రహ్మ వాచకంగా "అన్నమయ్య" అని నామకరణం గావించారు. "అన్నమయ్య", "అన్నమాచార్యులు", "అన్నయ గురు", "అన్నయ్య", "కోనేటి అన్నమయ్యం గారు" అనే నామాంతరం తాళ్లపాక సాహిత్యం శాసనాలలో చోటు చేసుకున్నాయి. శిశు ప్రాయం నుండి అన్నమయ్య వెంకట నాథుని మీద ధ్యాస ఉంచేవారు. ఉగ్గు పాలు తాగడం లో, నిద్రకు ఉపక్రమించడంలో, లక్కమాంబ గీతాలు, జోల పాటలు, నారాయణ మూర్తి కావ్య పఠనాలు, అన్నమయ్యపై శైశవ దశలోనే ప్రభావం చూపాయి. ఏకసంతాగ్రాహియై, ఉపనయన సంస్కారం అనంతరం చిరు ప్రాయం నుండే, కలియుగ దైవంపై వింత వింత సంకీర్తనలు నోటి నుండి జాలు వారగా, పదహారేళ్ల ప్రాయం నుండి రోజు కొక్క సంకీర్తనం తప్పక రాయడం మానలేదు. చెరువుగట్టు మీద, చెట్టుపై పిట్టలు, చిరుగాలి సవ్వడులలో, అలల కదలికలలో, మమేకమై సాగిన ఆయన జానపద నేపథ్యంలో, అన్నమయ్య పాటన్నా, మాటన్నా, గ్రామీణులకు సంబరాన్ని కలిగించేవి. ఉమ్మడి కుటుంబంలో, పనులు చేయడం నచ్చక, లౌకిక బంధాలతో, తమకు ఇక పనిలేదని తెలుసుకొని, వేదనలో విరక్తి కలిగి, భక్తి రగిలి, భక్తి రసావేశ భరితులై, తంబుర చేతబూని, తిరుమల దారి పట్టా డు. సనక సనందాదులే భక్తులై తోడురాగా తిరుపతి చేరారు. సకలాభరణ శోభితుడు, భూషితుడు అయిన శ్రీ మూర్తిని దర్శించుకున్నారు. తిరుమలలో "ఘన విష్ణువు" అనే మునితో శంఖ చక్రాదికములతో, పంచ సంస్కారాలను నిర్వహింప చేసుకున్నారు. వైష్ణవ తత్వాలను, ఆళ్వారుల దివ్య ప్రబంధాలను, అధ్యయనం చేస్తూ, వెంకన్నను కీర్తిస్తూ, తిరుమలలోనే జీవితం గడిపారు. గురువు ఆనతిపై, తాళ్ళపాక వెళ్లి తిమ్మక్క, అక్కమ్మలను వివాహం చేసుకున్నా, వారితో తిరిగి తిరుమల దర్శనం చేసుకున్నారు. 95 ఏళ్ళ పూర్ణ వయస్కుడై, అన్నమయ్య దుందుభి నామ సంవత్సర ఫాల్గుణ బహుళ ద్వాదశి 1503 ఫిబ్రవరి 23న పరమపదించారు. అన్నమయ్య సంకీర్తనా సేవ, సంగీత సాహిత్య భక్తి పరిపుష్టం. తెలుగు లోనే రాసినా పాడినా ఆయన సాహిత్యం సంస్కృత పద భూయిష్టం. అన్నమయ్య యోగ వైరాగ్య శృంగారం సరణి మొత్తం 32 వేల సంకీర్తనలు రచించారని అనుకొంటున్నా, ఆయన వారసులు రాగి రేకులపై వ్రాయించి, తిరుమలలో సంకీర్తనా భాండాగారం నందు పొందు పరిచినవి, ప్రస్తుతం 12 వేలు మాత్రమే. మంజరి ద్విపదలో "శృంగార మంజరి" అనే కావ్యాన్ని రచించారు. ఆయన రచనలని చెప్పబడే 12 శతకాలలో "వెంకటేశ్వర శతకము" మాత్రమే లభిస్తున్నది. "అదివో అల్లదివో, క్షీరాబ్ధి కన్యకకు, జో అచ్యుతానంద, ఉదయాద్రి తెలిపాయే, కొండలలో నెలకొన్న, మూసిన ముత్యాల, నిగమ నిగమాంత, లాంటి అన్నమయ్య కీర్తనలు, తెలుగు సంగీతాభిమానులకు, నిత్యం వీనులకు విందు చేస్తూనే ఉన్నాయి. "సంకీర్తనాచార్యుడు", "పదకవితా పితామహుడు", "పంచమాగమ సార్వభౌముడు", "ద్రావిడ ఆగమ సార్వభౌముడు"అని బిరుదాంకితుడు అయిన, అన్నమయ్య వాసిలో, రాశిలో, రచనలు ఆంధ్ర వ్మాయంలో సరిరానివి అనడంలో అతిశయోక్తి లేదు.

# ఉగ్రవాదుల పేరిట ఇంతటి అరాచకమా..

పాకిస్థాన్ ప్రభుత్వం బుధవారం తమ దేశంలోని భారత దౌత్య వ్యదహారాలఅధినేత (ఐసిఎ)గీతికా శ్రీవాత్సవను పిలిపించి మాట్లాడింది. తెల్లవారు జామున జరిగిన ఆపరేషన్ సిందూర గురించి ప్రశ్నించింది. పహల్గాం దాడికి ప్రతీకారంగా భారతీయ సైన్యం ఆపరేషన్ సిందూర పేరిట దాడులు జరిపింది. ఈ క్రమంలోనే పలు ఉగ్ర శిబిరాలు ధ్వంసం అయ్యాయి. వంద మంది వరకూ ఉగ్రవాదులు హతులు అయ్యారు. ఇస్లామాబాద్‌లోని దేశ విదేశాంగ మంత్రిత్వ శాఖ కార్యాలయానికి రావల్సిందిగా భారత దౌత్యాధికారిణికి ముందుగా సమన్లు వెలువరించారు. ఉగ్రవాదుల ఏరివేత పేరిట సాగిన ఈ దాడిలో పలువురు పౌరులు , పిల్లలు, మహిళలు మృతి చెందారని, ఈ చర్యకు ఎవరు బాధ్యత వహిస్తారని పాకిస్థాన్ ఈ సందర్భంగా భారతీయ ప్రతినిధిని నిలదీసింది. అయితే ఉగ్రవాదుల ఉనికి గురించి తెలిసినందునే , నిర్ణీత లక్షాలను ఎంచుకుని భారత సేనలు దాడికి దిగాయని గీతిక తెలిపింది. ఈ వాదనను పాకిస్థాన్ తోసిపుచ్చింది. ఉగ్రవాద నిర్మూలన పేరిట ఆధారాలు లేకుండా సాగించిన ఈ సైనిక చర్య విచక్షణారహితం, పైగా తమ దేశ సుస్థిరత, సమగ్రతలకు భంగకరం అని ఆగ్రహం వ్యక్తం చేసింది. పాకిస్థాన్ నిరసనకు భారతీయ దౌతాధికారిణి సరైన రీతిలోనే ఎదురుదాడికి దిగారని అధికార వర్గాలు తెలిపాయి. ఉగ్రవాదులు సరిహద్దులు దాటి వచ్చి నరమేధం సాగిస్తే చూస్తూ ఊరుకుంటారా? అని నిలదీసిన గీతిక ఈ విషయంలో తమ దేశ వైఖరి సబబే అని చెప్పి బయటకు వచ్చినట్ల వెల్లడైంది.

# ఉదార జాతీయవాది

స్వాతంత్ర్య సమరంలో తెరముందు కనిపించి, పోరాట యోధులుగా, త్యాగధనులుగా, ప్రజానాయకులుగా చరిత్రపుటలకు ఎక్కినవారు కొందరైతే, సమర నేపథ్యంలో తెర వెనుక నిశ్శబ్దంగా కార్యకలాపాలు సాగించిన వారెందరో. లక్ష్యం ఒకటే స్వాతంత్ర్య సాధన. మార్గాలు, కార్యాచరణ మార్గాలు వేరు. స్వాతంత్ర్య సమరంలో నిరంతరం కదలాడుతూ, గాంధీజీ, నేతాజీ, తిలక్, లాలాలజపతి రాయ్, టంగుటూరి ప్రకాశం లాంటి యోధులు ముందు వరుసలో ఉంటే, నిశ్శబ్దంగా, నిర్మాణాత్మకంగా, ఆచరణాత్మకంగా ఉద్యమాలకు ఊపిరిపోసి, లక్ష్య సాధనలో తమ జీవితాల్ని జాతికి ధారపోసి, తెర వెనుక నిలిచిన వారెందరో... అలాంటి తెర వెనుక కార్యసాధకులలో అగ్రగణ్యులు గోపాలకృష్ణ గోఖలే.ఆయన ఆంగ్లంలో నిష్ణాతుడవడమే మాకుండా పాశ్చాత్య రాజకీయాలను అవగాహన చేసుకున్నారు. పాశ్చాత్య తత్వ శాస్త్రాన్నీ ఆకళింపు చేసుకున్నారు.భారతీయ, పాశ్చాత్య సంస్కృతుల మధ్య సమన్వయకర్తగా నిలిచిన గోపాలకృష్ణ గోఖలేను అటు శ్వేత జాతి పాలకులు, ఇటు దేశీయ అధిక సంఖ్యాక నేతలు విశ్వసించారు. అలాంటి భిన్న వ్యక్తిత్వ కారణంగానే గాంధీ, ముహమ్మద్ అలీజిన్నా లాంటి వారిని ఆకట్టుకొని, వారిని తమ రాజకీయ 'గురువు'గా భావించేలా చేసింది.గోపాలకృష్ణ గోఖలే (మే 9, 1866 – ఫిబ్రవరి 19, 1915) మహారాష్ట్ర లోని రత్నగిరి జిల్లాలోని కోట్లుక్‌లో 1886 మే 9న ఒక సాంప్రదాయిక బ్రాహ్మణ కుటుంబంలో జన్మించారు. విశ్వవిద్యాలయ స్థాయి విద్యను అభ్యసించిన తొలితరం భారతీయులలో ఆయన ఒకరు. జస్టిస్ రణడే శిష్యరికంలో భారతీయ అర్ధశాస్త్రాన్ని అభ్యసించి, పూనాలోని ఫెర్గూసన్ కళాశాలలో చరిత్ర, రాజకీయార్థ శాస్త్ర ఆచార్యునిగా చేరారు.తరువాత ఆ కళాశాల ప్రిన్సిపాల్ అయ్యారు. ఆ సమయంలోనే ఆయన పదవికి రాజీనామా చేసి భారత జాతీయ కాంగ్రెస్‌లో చేరారు. 1900 సంవత్సరంలో బొంబాయి లెజిస్లేటివ్ కౌన్సిల్ సభ్యునిగా ఎన్నికైన గోఖలేకి అక్కడ ఫిరోజ్‌షా మెహతా సహచర్యం లభించింది. 1902 లో వైస్రాయ్ కౌన్సిల్ సభ్యులయ్యారు. ఆ సమయంలో అస్తవ్యస్తతమై ఉన్న భారత ఆర్థిక వ్యవస్థ గురించి గోఖలే ఉపన్యసించిన తీరు పలువురిని ఆకట్టుకుంది. ఆయనలోని ఆర్థిక వేత్తను ప్రంపంచానికి పరిచయం చేసింది. 1905 లో బెనారస్‌లో జరిగిన కాంగ్రెస్ సమావేశాల్లో అధ్యక్షుడిగా ఎన్నికైనపుడు గోఖలే చేసిన ప్రసంగం నేటికీ అత్యుత్తమ ప్రసంగాలలో ఒకటిగా కీర్తించ బడుతోంది.1902 నుంచి 1915లో మరణించే వరకు భారత శాసన మండలి సభ్యుడిగా ఉన్నారు. గొప్ప విద్యావేత్తగాను, పార్లమెంటేరియన్ గాను ఘనమైన చరిత్ర ఉంది.1905లో సర్వెంట్స్ ఆఫ్ ఇండియా సొసైటీని ఏర్పాటుచేశాడు. బ్రిటీష్ వారి విధానాలను తీవ్రంగా వ్యతిరేకించకున్ననూ భారతీయులలో జాతీయతా భావాన్ని పెంపొందించ డానికి విశేష కృషిచేశారు.విదేశాలలో వున్న భారతీయుల హక్కుల సాధన పట్ల శ్రద్ధ క్రమంలో, దక్షిణాఫ్రికాలో భారతీయుల హక్కుల పరిరక్షణ కోసం ఉద్యమించిన గాంధీ పరిచయం అయ్యారు. అలా వారి పరిచయం గురుశిష్యుల బంధంగా అభివృద్ధి చెందింది.భారతదేశంలో రాజ్యాంగ సంస్కరణల ప్రక్రియకు ఊతం అందించిన మాంటెగ్ చెమ్స్‌ఫర్డ్ చట్ట రూపకల్పనలో, బెంగాల్ విభజన జరిగిన సందర్భంలో, భారత జాతీయ కాంగ్రెస్ చరిత్రలో, బ్రిటిష్ ఇండియా చరిత్రలో గోఖలే పాత్ర ఎన్నదగినది. (1905) కాశీలో జరిగిన కాంగ్రెస్ వార్షిక సభలలో విదేశీ వస్తు బహిష్కరణ వంటి కీలక నిర్ణయం తీసుకున్న సభలకు అధ్యక్షునిగా గోఖలే ఉండడం గమనార్హం. బ్రిటిష్ పాలనకు విధేయత చూపిస్తూ దేశ వ్యవహారాలను నడిపించడంలో ఆయన మితవాదిగా ముద్ర వేసుకున్న నేపథ్యం. సైద్ధాంతిక భేదాలు ఉన్నా, గోఖలే తన ప్రత్యర్థులతో స్నేహపూర్వక సంబంధాలు కొనసాగించారు.బొంబాయిలో, గోఖలే... బ్రిటిష్ ప్రభుత్వ కఠినమైన భూ ఆదాయ విధానాలను వ్యతిరేకించారు. ఉచిత మరియు నిర్బంధ ప్రాథమిక విద్యను సమర్థించారు. అంటరాని తనానికి వ్యతిరేకంగా పోరాడటానికి వెనకాడలేదు. గోఖలే సర్వెంట్స్ ఆఫ్ ఇండియా సొసైటీ ని స్థాపించారు. గోఖలే ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పొలిటిక్స్ అండ్ ఎకనామిక్స్ (గోఖలే ఇన్‌స్టిట్యూట్ అనే పేరుతో ప్రసిద్ధి). భారత్ లో ప్రాచీన ఆర్థికశాస్త్ర విద్యాలయం. ఇది మహారాష్ట్ర పుణె లోని జింఖానా ప్రాంతంలో సర్వెంట్స్ ఆఫ్ ఇండియా సొసైటీ వారి ఆర్థిక సహాయముతో స్థాపించబడిన విద్యాలయం. నేటికినీ సర్వెంట్స్ ఆఫ్ ఇండియా సొసైటీ వారే ఈ విద్యాలయానికి ట్రస్టీలు. గోఖలే పిలుపు మేరకే గాంధీజీ 1915లో దక్షిణాఫ్రికాను వీడి శాశ్వతంగా భారత దేశానికి వచ్చారు. పలువురిని ప్రభావితం చేసిన గోపాల కృష్ణ గోఖలే గాంధీజీ వచ్చిన దాదాపు నెల రోజులకే ఫిబ్రవరి 19, 1915న గోఖలే తుదిశ్వాస విడిచారు.

# కీలుబొమ్మలుగా దర్యాప్తు సంస్థలు

విధి నిర్వహణలో దర్యాప్తు సంస్థల పాత్ర తరచూ వివాదాస్పదమవుతోంది. బాధ్యతాయుతంగా దర్యాప్తు చేపట్టి, నేరాలకు ముకుతాడు వేయడంలో కీలకపాత్ర పోషించవలసిన దర్యాప్తు సంస్థలు అధికారంలో ఉన్నవారికి కొమ్ము కాస్తున్నాయని, పాలకుల చేతిలో కీలుబొమ్మలుగా మారుతున్నాయని తరచూ విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. విపక్ష పార్టీలు ఈ రకమైన ఆరోపణలు చేయడాన్ని అర్థం చేసుకోవచ్చు కానీ, ప్రజాస్వామికవాదులు, న్యాయస్థానాలు సైతం దర్యాప్తు సంస్థల పనితీరుపై అనుమానాలు వ్యక్తం చేయడం గమనించవలసిన విషయం. ఒకప్పుడు కేంద్ర దర్యాప్తు సంస్థ (సిబిఐ)పై మాత్రమే ఆరోపణలు ఉండేవి. కానీ, కేంద్రంలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వచ్చాక, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి), ఇన్‌కంటాక్స్ డిపార్ట్‌మెంట్ (ఐటి) వంటి సంస్థలకు కూడా ఈ మకిలి అంటింది. రాజకీయ ప్రత్యర్థులపై కక్ష సాధింపునకు ఈ రెండూ కేంద్రం చేతిలో పావులుగా మారాయంటూ విమర్శలు రావడం పరిపాటిగా మారింది.తాజాగా చత్తీస్‌గఢ్‌కు చెందిన ఓ కేసు విషయంలో సర్వోన్నత న్యాయస్థానం ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ వ్యవహార శైలిపై తీవ్రమైన వ్యాఖ్యలు చేసింది. 'మూడు చార్జిషీట్లు దాఖలయ్యాయి. మీరు నిందితుడిని కస్టడీలో ఉంచి శిక్షిస్తున్నారు. విచారణ ప్రక్రియనే శిక్షగా మార్చారు' అంటూ ఆగ్రహం వ్యక్తం చేసింది. సరైన ఆధారాలు సేకరించకుండా కొందరు వ్యక్తులపై అభియోగాలు మోపుతున్న తీరును విమర్శిస్తూ, ఎప్పుడూ ఇదే తీరంటూ ఈసడించింది. ఆమాటకొస్తే, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌ను న్యాయస్థానాలు తప్పుపట్టడం ఇదే మొదటిసారి కాదు. గత ఏడాది ఆగస్టులోనూ ఓ కేసుకు సంబంధించి సుప్రీంకోర్టు ఇడిని తీవ్రస్థాయిలో మందలించింది. 'ఏ వ్యక్తి స్వేచ్ఛనూ హరించకూడదు. వ్యక్తి స్వేచ్ఛ అనేది ఒక నియమమే. దాన్ని కోల్పోవడమనేది మినహాయింపుగానే ఉండాలి. ఆ స్వేచ్ఛపై నియంత్రణ విధిస్తే అది చట్టబద్ధంగానే జరగాలి. బెయిలివ్వడానికి మనీలాండరింగ్ చట్టంలోని సెక్షన్ 45 ప్రకారం రెండు షరతులు ఉన్నాయి. అంతమాత్రాన వ్యక్తి స్వేచ్ఛను హరించడమే ప్రమాణమని ఆ నిబంధన ఎక్కడా చెప్పలేదు' అని చీవాట్లు పెట్టింది. వ్యక్తులను అరెస్టు చేయడానికి, రోజుల తరబడి కస్టడీలో ఉంచడానికి మనీలాండరింగ్ చట్టం ఇడికి ఒక ఆయుధంగా మారిందనేది సర్వత్రా వినిపిస్తున్న విమర్శ. నిందితులను జైలుకు పరిమితం చేసేందుకు ఈ చట్టం ఉపయోగపడుతోందన్నది పలువురి అభియోగం. ఈ చట్టం కింద నమోదైన కేసులు ఎక్కువ కాలం పెండింగులో ఉంటున్న మాట వాస్తవమేనంటూ ఇటీవల ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరే స్వయంగా అంగీకరించడం చట్టం అమలులోని లొసుగులను బహిర్గతం చేస్తోంది. మామూలు నేరాల్లో ఎవరిపైనైనా కేసు నమోదు చేస్తే ఎఫ్ఐఆర్ దాఖలు చేసి, దాన్ని సదరు వ్యక్తికి అందజేయడం తప్పనిసరి. ఇడి కేసుల్లో ఇలా ఇసిఐఆర్‌ను విడుదల చేస్తారు. కానీ దాన్ని నిందితులకు తప్పనిసరిగా ఇవ్వాలన్న నిబంధన మనీలాండరింగ్ చట్టంలో లేదు. పైగా ఈ చట్టం కింద ఇడి అధికారులు ఎవరికైనా సమన్లు పంపి విచారించే అధికారం ఉంటుంది. తాను సాక్షినో, ముద్దాయినో సదరు వ్యక్తికి తెలియదు. ఇలా ఇడి అధికారులకు అపరిమితమైన అధికారాలు కట్టబెట్టిన మనీలాండరింగ్ చట్టంవల్ల నిందితులకు బెయిల్ దొరకడం దుర్లభమవుతోందనే విషయం ఇప్పటికే అనేక కేసులలో రుజువైంది కూడా. ఈ చట్టంపై వెల్లువెత్తుతున్న విమర్శలను, దాఖలవుతున్న పిటిషన్లను గమనించిన సర్వోన్నత న్యాయస్థానం 2022లో ఈ చట్టం కింద ఇడికి తాను స్వయంగా దాఖలు పరచిన అధికారాలను పునస్సమీక్షించేందుకు ముగ్గురు న్యాయమూర్తులతో కూడిన ధర్మాసనాన్ని ఏర్పాటు చేయడం తాజా పరిణామం. ఇరవైరెండేళ్ల క్రితం రూపొందిన ప్రివెన్షన్ ఆఫ్ మనీలాండరింగ్ చట్టం (పిఎంఎల్ఎ)2005 జూలైనుంచి అమలులోకి వచ్చింది. అయినా తొలినాళ్లలో ఈ చట్టం అంత ప్రభావవంతంగా అమలు కాలేదు. పిఎంఎల్ఎ కింద తొలి చార్జిషీటు 2012 లో దాఖలైందంటే దర్యాప్తు సంస్థ పనితీరు ఎంత నత్తనడకగా ఉండేదో అర్థం అవుతుంది. అయితే, 2014లో కేంద్రంలో ఎన్‌డిఎ ప్రభుత్వం ఏర్పడ్డాక, ఇడి దూకుడు పెరిగింది. వరుస కేసుల నమోదుతో ఆర్థిక నేరగాళ్ల గుండెల్లో గుబులు పుట్టించింది. అయితే, ఈ దూకుడు వెనక అప్పటి కేంద్రంలోని పెద్దల హస్తం ఉందనే విమర్శలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో మనీలాండరింగ్ చట్టంలో లోటుపాట్లను సవరించేందుకు సుప్రీంకోర్టు నడుం బిగించడంతో ఇకపై నిందితులకు ఊరట లభిస్తుందని భావించవచ్చు. మరోవైపు, ఆర్థిక చట్టాల అమలులోనూ, ఆర్థికపరమైన నేరాలను అరికట్టడంలోనూ కీలకపాత్ర వహించే ఇడి ఇకనైనా స్వతంత్రంగా వ్యవహరించవలసిన అవసరం ఉంది. పాలకుల చేతిలో కీలుబొమ్మగా మారిందనే అపప్రథను తొలగించుకో వాలంటే, ముందుగా రాజకీయ నేతల ఉచ్చులోంచి బయటపడాలి. నేతల ఒత్తిళ్ళకు లొంగకుండా పనిచేసి తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలి.

# నిషేధానికి గురైన తొలి తెలుగు చిత్రం 'రైతుబిడ్డ'

తెలుగు సినిమా చరిత్రలో ప్రభుత్వం ఆంక్షలకు, నిషేధానికి గురైన మొట్ట మొదటి చిత్రం 'రైతుబిడ్డ'. ఆ రోజుల్లో జమీందారీ వ్యవస్థకూ, విధానాలకూ వ్యతి రేకంగా ఈ చిత్రం చేయడం ఒక రకంగా పెద్ద సాహసమే. ఈ చిత్రంలో జమీందార్ల దౌర్జన్యాలను కళ్ళకు కట్టినట్టుగా చూపించారు గూడవల్లి రామబ్రహ్మం. ఆనాటి జమీందారీ గ్రామాలలో సన్న కారు రైతులు అనుభవిస్తున్న కడ గండ్లను, జమీందారుల అకృత్యాలను, ఈ సినిమాలో కళ్లకు కట్టినట్టుగా చిత్రీకరించాలని, ఈ విషయంలో ఎలాంటి అవాంతరాలు ఎదురైనా తట్టుకుని నిలబడాలని రామబ్రహ్మం ధృఢ నిశ్చయం చేసు కున్నారు. ఈ వాస్తవాన్ని జీర్ణించు కోలేని జమీందారులు ఆగ్రహించి, ప్రభుత్వం మీద ఒత్తిడి తెచ్చి చివరికి ఆయా జమీందార్ల ప్రోద్బలంతో నిషేధింప చేశారు. బొబ్బిలి రాజా, వెంకటగిరి రాజా సినిమా నిర్మాత మీద పరువు నష్టం దావా వేస్తామని బెదిరించారు. తెలుగు చలన చిత్రాల్లోని కథా గమనానికి కొత్త స్ఫూర్తినిచ్చిన ఈ చిత్రంను లక్ష రూపాయలకు పైగా వ్యయంతో మద్రాసులోని ఎం.పి.పి.సి. స్టూడియో ప్రాంతంలో నిర్మించి 27-8-1939న విడుదల చేశారు. 'గూడవల్లి రామబ్రహ్మం... 'దున్నే వాడిదే భూమి', 'జమీందారీ విధానాలు పోవాలి' లాంటి అంశాలను ప్రాతిపదికగా చేసుకుని 'రైతుబిడ్డ' కథ సిద్ధం చేశారు. తాపీ ధర్మారావు నాయుడు, త్రిపురనేని గోపీచంద్ తో కలిసి 'రైతుబిడ్డ'కు మాటలు రాశారు. కొన్ని పాటలను తాపీ ధర్మారావు, సముద్రాల రాఘవాచార్య రాశారు. మల్లాది విశ్వనాధ కవిరాజు హాస్య సంభాషణలు సమ కుర్చారు. అప్పటికే రైతు ఉద్యమం మీద పాటలు రాసిన కొసరాజు రాఘవయ్య చౌదరిని రైతు ప్రతినిధి రామిరెడ్డి పాత్రకు ఎంపిక చేశారు. ప్రముఖ రైతు ఉద్యమ నాయకులు, నెల్లూరు. "జమీన్ రైతు' వార పత్రిక స్థాపకులు నెల్లూరు వెంకట్రామా నాయుడు గేయాలను, తుమ్మల సీతా రామమూర్తి పద్యాలను కూడా ఈ చిత్రంలో రామబ్రహ్మం వినియోగించు కున్నారు. కథానాయకుడైన రైతు పెద్ద నర్సిరెడ్డి పాత్రకు బళ్ళారి రాఘవను ఎంపిక చేసుకున్నారు. ఆయన భార్య పాత్రకు ప్రముఖ రంగస్థల నటి కొమ్మూరి పద్మావతి దేవి ఎంపికయ్యారు. ఆంధ్రకేసరి' టంగుటూరి ప్రకాశం పంతులు సోదరుని కుమార్తె 14 ఏళ్ల టంగుటూరి సూర్య కుమారిని రైతు కుమార్తె పాత్రకు తీసుకున్నారు. 1939 ఆగస్టు 27న 'రైతుబిడ్డ' ఆంధ్ర దేశంలో 11 కేంద్రాల్లో విడుదలైంది. అంతకు ముందే ఆ చిత్ర ప్రదర్శనను ఆపు చేయిం చాలని కొంత మంది జమీందార్లు న్యాయస్థానం ద్వారా 'స్టే ఆర్డర్' జారీ చేయించారు. కానీ, అప్పటికే సెన్సార్ బోర్డు వారు ఆ సినిమా ప్రదర్శనకు అనుమతి ఇవ్వడంతో సినిమా విడుదలకు ఎలాంటి ఇబ్బందీ కలగలేదు. వెంకటగిరి జమీందార్లు. 'రైతుబిడ్డ' చిత్రం ప్రింట్లు కొన్నింటిని తగలబెట్టించి ప్రదర్శనలను ఆపు చేయించడానికి ప్రయత్నించ డంతో అల్లర్లు చోటు చేసు కున్నాయి. జమీందారీ వ్యవస్థలను రద్దు చేయాలని ప్రభుత్వం బిల్లు పెట్టిన కొన్నేళ్లకు ముందే రామబ్రహ్మం 'రైతు బిడ్డ'ను తీసి దర్శకుడిగా తానెంత ముందు చూపు గల వాడినో నిరూపించు కున్నారు. అందుకే మదరాసు అసెంబ్లీలో టంగుటూరి ప్రకాశంగా బిల్లు ప్రవేశ పెట్టడానికి 'రైతు బిడ్డ' సినిమా ఎంత గానో తోడ్పడిందని అప్పట్లో చెప్పుకునేవారు. 'మాలపిల్ల' సినిమాతో తెలుగు సినిమా సంగీతాన్ని ఒక మలుపు తిప్పిన భీమవరపు నరసింహారావు 'రైతుబిడ్డ'తో మరోసారి తన సత్తా చాటుకున్నారు. అలాగే జమీందారు అనుచరుడిగా రైతులను పీడించే ఖాసా సుబ్బన్న పాత్రలో ఆయన నటించారు. కొసరాజు పాటలు రాసి, నటుడుగా కూడా ఆయనకు తన పాత్రకు సంబంధించిన పాటలను తానే పాడుకున్నారు. బళ్లారి రాఘవ కీర్తిని మరింత పెంచింది ఈ సినిమా. ప్రసిద్ధ నృత్య దర్శకుడు వేదాంతం రాఘవయ్య ఈ చిత్రానికి నృత్య సారథ్యం వహించడమే కాక, దశావతార నృత్య సన్నివేశంలో నటించారు కూడా. గూడవల్లి రామబ్రహ్మం కూడా ఈ చిత్రంలో పత్రికా సంపాదకునిగా నటించారు. ప్రముఖ ఆర్ట్ డైరెక్టర్ మాగోఖలే ఈ సినిమా ద్వారానే ప్రవేశించారు. మద్రాసు ప్రావిన్స్ ప్రధాన మంత్రిగా వున్న (1930-32) బొల్లిని ముని స్వామి నాయుడికి ఈ చిత్రాన్ని అంకిత మిచ్చారు. ఆయన రైతు పరిరక్షణకు తనవంతు సహాయ సహకారాలు అంద జేశారు. కొమ్మూరి పద్మావతీదేవి చెన్నై లో 1970 మే 9 తేదీన పరమపదించారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా
Jai Bheem
సామాన్యుడి ఆయుధంగా

# ఫీజుల నియంత్రణ చట్టాన్ని పగడ్బందీగా అమలు చేయాలి

## ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో అడిషనల్ కలెక్టర్ గణేష్ రాథోడ్ కి వినతిపత్రం అందచేత

**హనుమకొండ: (జై భీమ్ న్యూస్)**

ప్రభుత్వ అనుమతులు, కనీస మౌలిక సదుపాయాలు లేని ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలను సీజ్ చేయాలని.. ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలకు చర్యలు చేపట్టాలని జిల్లా వ్యాప్తంగా ఉన్న సమస్యలు వివరిస్తూ.. ఏఐఎస్ఎఫ్ హనుమకొండ జిల్లా సమితి ఆధ్వర్యంలో అడిషనల్ కలెక్టర్ గణేష్ రాథోడ్ కి వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ హనుమకొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఊట్కూరి ప్రణీత్ గౌడు , భాష బోయిన సంతోషం మాట్లాడుతూ...ఈ విద్యా సంవత్సరం ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలో ఫీజుల నియంత్రణ చట్టాన్ని పగడ్బందీగా అమలు చేయాలని.. జీవో నెంబర్ 42 ప్రకారం ప్రభుత్వ నిబంధన ప్రకారం అర్బన్ లో, రూరల్ లో ప్రభుత్వ నిర్ణయించిన ప్రకారమే ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలు ఫీజులు తీసుకోవాలని పెంచుకోవలసి వస్తే కలెక్టర్ మరియు డిఇఓ.. మరియు పేరెంట్స్ కమిటీ నిర్ణయ అధికారం మేరకు మాత్రమే ఫీజులు పెంచుకోవడానికి "జీవో" నెంబర్ 42 సూచిస్తుందని...ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలకు అర్హత ఉందని దీన్ని ప్రతి సంవత్సరం తుంగలో తొక్కి పది నుండి 20% వరకు ఇష్టానుసారం ఫీజులు పెంచుకోవడం వల్ల పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు చదువు అందని ద్రాక్షలా మారుతుందని దీనిపై ఈ విద్యా సంవత్సరం దృష్టి సారించి ఫీజుల నియంత్రణ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని దాంతోపాటు...జిల్లా కేంద్రంలో కనీస మౌలిక సదుపాయాలు లేని, స్కూల్ గ్రౌండ్, విశాలమైన తరగతి గదులు, వెంటిలేషన్, విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా వాష్ రూమ్స్, అర్హత గల టీచర్స్,ఇట్లాంటి అంశాలలో విద్యా సంవత్సరం మానిటరింగ్ చేయాలని దాంతోపాటు జీవో నెంబర్ 1,10,92,42 .. ప్రభుత్వ జీవోలను పగడ్బందీగా అమలు చేసి డీజీ, ఒలంపియాడ్, ఈటెక్నో, ప్రభుత్వ అనుమతి లేని తోక పేర్లను తొలగించాలని, ప్రభుత్వ అనుమతి లేని ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలను సీజ్ చేసి ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాల కొరకు చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఏఐఎస్ఎఫ్ హన్మకొండ జిల్లా సమితి ఆధ్వర్యంలో అనుమతులేని కనీస మౌలిక సదుపాయాలు లేని పాఠశాలల ముందు ప్రత్యక్షంగా ధర్నాలకు దిగుతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ హనుమకొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఊట్కూరి ప్రణీత్ గౌడ్ , భాష బోయిన సంతోష్. జిల్లా ఉపాధ్యక్షులు కుక్కల కుమార్, వేల్పుల చరణ్, జిల్లా సమితి సభ్యులు శ్రీపతి వినయ్, కామ్రేడ్ జ్యోతి పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇండ్లను అర్హులకు ఇవ్వకపోతే నిరాహారదీక్ష చేస్తాం

### పులి సాగర్ గౌడ్ బిజెపి మండల యువ నాయకులు



**ఐనవోలు: (జై భీమ్ న్యూస్)**

నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్ల విషయంలో అన్యాయం జరుగుతుందని బిజెపి మండల యువ నాయకులు పులి సాగర్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడారు... భవనాలు ఉన్నవారికి ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో చోటు దొరకడంతో పేదలు ఆవేదన వ్యక్తం చేశారు. రేకుల షెడ్లలో ఉన్న కొందరికి ఇండ్లు రాలేదని బాధపడ్డారు. కాంగ్రెస్ పార్టీ అయితేనే ఇల్లు ఇస్తామని కుండ బద్దలు కొట్టి చెప్తున్నారు. మండల వ్యాప్తంగా బిజెపి ఆధ్వర్యంలో అర్హులను కలిసి సమాచారం సేకరిస్తామన్నారు. పేదలకు అర్హులకు ఇల్లు ఇవ్వకుంటే బిజెపి ఆధ్వర్యంలో తహసీల్దార్,ఎంపిడివో కార్యాలయాలను ముట్టడిస్తామని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం కాంగ్రెస్ నాయకులు ఏకపక్ష ధోరణితో వ్యవహరిస్తే మండల కేంద్రం లో నిరాహార దీక్ష చేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు.

## బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే చర్యలు తప్పవు

### వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్




**హనుమకొండ:(జై భీమ్ న్యూస్)**

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఎవరైన ప్రజలు ఇబ్బందులకు గురిచేస్తూ బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే వారిపై కఠిన చర్యలు వుంటాయని వరంగల్ పోలీస్ కమిషనర్ మందుబాబులను హెచ్చరించారు. బహిరంగ ప్రదేశాలతో పాటు, మద్యం దుకాణాల ముందు మద్యం సేవిస్తూ అ ప్రాంతం నుండి వచ్చిపోయే ప్రజలతో పాటు చిన్న పిల్లలు మరింత ఇబ్బందులకు గురౌవున్నట్లుగా పోలీసులకు పలు ఫిర్యాదులు రావడంలో దీనిపై స్పందించిన వరంగల్ పోలీస్ కమిషనర్ బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే మందుబాబులపై చర్యలు చేపట్టేందుకు సిద్ధమయ్యారు. ఇందుకోసం వరంగల్ పోలీస్ కమిషనర్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో పగలు,రాత్రి సమయాల్లో మద్యం దుకాణం పరిసరాలతో పాటు నిర్మానుష్య ప్రదేశాల్లో ముమ్మరంగా పెట్రోలింగ్ నిర్వహించడంతో పాటు నిర్మాణంలో వున్న భవనాలు, మనుషులు నివాసం లేని పురాతన భవనాల్లో తనీఖీలు నిర్వహించాల్సిందిగా వరంగల్ పోలీస్ కమిషనర్ అదేశాలు జారీ చేయడంతో నిన్నటి రోజు వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తూన్న నిన్న ఒక్కరోజే మొత్తం 221 మంది మందుబాబులపై సిటి పోలీస్ యాక్ట్ క్రింద కేసులు నమోదు చేయడం జరిగింది. ఇందులో అత్యధికంగా లిజనగామ డివిజనల్ పరిధిలో 57 కేసులు నమోదు కాగా, హన్మకొండ డివిజన్ పరిధిలో 42 కేసులు,ఘన్‌పూర్40, కాజీపేట 24, వర్ధన్నపేట 24, నర్సంపేట 24, వరంగల్ 10 చోప్పున కేసులు నమోదు చేయడం చేయడం జరిగిందని. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తూ పట్టుబడిన మందుబాబులపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని. అలాగే మద్యం దుకాణాల పరిసరాల్లో ఎవరు కూడా బహిరంగంగా మద్యం సేవించకుండా మద్యం దుకాణా యజమానులు తగురీతిలో చర్యలు తీసుకోవాలని లేకుంటే మద్యం దుకాణాలపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని. ఇకపై ఎవరైన బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే డయల్ 100 నంబర్‌కు సమాచారం ఇవ్వాలని పోలీస్ కమిషనర్ ప్రజలకు సూచించారు.

## కారుణ్య నియామక ఉత్తర్వులు అందించిన వీసీ, రిజిస్ట్రార్

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

కారుణ్య నియామక ఉత్తర్వులు అందించిన వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం. విశ్వవిద్యాలయ ఆర్ట్స్ అండ్ సైన్సు కాలేజీ లో స్టోర్ కీపర్ గా పని చేసిన ఉద్యోగి నెర్మెట్ట అయిలయ్య డిసెంబర్ 31వ తేదిన అకాల మరణం చెందటం తో, కారుణ్య నియామకం లో భాగంగా నెర్మెట్ట అయిలయ్య సతీమణి గోవిందు స్వప్న కుమారిని కామాటి గా నియమిస్తూ, నూతనంగా ప్రారంభించిన కే హబ్‌లో పోస్టింగ్ ఇచ్చారు.




## నిజాయితి సేవకు నిలువెత్తు నిదర్శనం

### ఉన్నతమైన సేవలందిస్తున్న న్యాయమూర్తి
### తండ్రి పేరున జన్నీ ట్రస్ట్.... తల్లి పేరున విస్తృతమైన సేవలు అందిస్తున్నారు
### 500 సేవా కార్యక్రమాలు కొనసాగించిన ఏకైక న్యాయమూర్తి
### సొంత ఖర్చులతో సేవ చేయాలంటే ఎంతో త్యాగం చేసుకోవాలి
### ఎక్కడ విధులు నిర్వహించిన సేవల్లో ఎక్కడా తగ్గని మనస్తత్వం
### పేరు ప్రఖ్యాతలకన్నా సేవా కార్యక్రమాల కోసమే పరితపింపు






**కొత్తగూడెం జై భీమ్ న్యూస్:**

సేవకు ప్రతిరూపం న్యాయమూర్తి బొమ్మతి భవాని ఎక్కడ విధులు నిర్వహించిన మొక్కవోని ఆత్మవిశ్వాసంతో సేవా కార్యక్రమాలు కొనసాగిస్తూనే ఉంటున్నారు. తన తండ్రి ఆశయం కోసం స్థాపించిన జన్నీ ట్రస్టు ఆధ్వర్యంలో ఊహించలేని విధంగా సేవలందిస్తూ తన తల్లి పేరున కొనసాగిస్తున్న సేవలను ఆదర్శవంతంగా నిలుపుతున్నారు. 500 కు పైగా సేవా కార్యక్రమాలు నిర్వహించిన న్యాయమూర్తిగా చరిత్రను సృష్టిస్తున్నారు. గురువారం కొత్తగూడెం జిల్లాలోని దమ్మపేట్ కోర్ట్ ఆవరణంలో తన తల్లి శ్రీలత పేరు మీద రెండు పొడవాటి పార్కింగ్ కుర్చీలను ఏర్పాటు చేసి కోర్టు ఆవరణంలో పొందుపరిచారు. న్యాయవాదుల సిబ్బంది సమక్షంలో ఏర్పాటు చేయబడిన పార్కింగ్ చైర్స్ అనేకులకు సేరదీర్చుకోవడం కోసం ఉపయోగపడాలని ఆకాంక్షించారు. తను చేస్తున్న సేవల పట్ల ఎక్కడ చిన్న పేరు ప్రఖ్యాతలు ఆశించని న్యాయమూర్తి బొమ్మతి భవాని తనకు జన్మనిచ్చిన తల్లిదండ్రుల రుణం తీర్చుకుంటుండడంతో పాటు తన తల్లిదండ్రుల జీవనశైలి విధానానికి అనుగుణంగా సేవా కార్యక్రమాలు కొనసాగిస్తుండడం ఎంతో విలువతో కూడిన పేరు ప్రఖ్యాతలను తెచ్చిపెడుతుంది. సేవ పట్ల ఇంతటి త్యాగాన్ని ప్రదర్శించడంలో కేవలం తన తల్లిదండ్రుల జీవన విధానమేనని పలుమార్లు వెల్లడించారు. కొనసాగిస్తున్న సేవల పట్ల ఎక్కువ శాతం పేదలకు మేలు జరిగే విధంగా చొరవ చూపుతుండడం సేవా కార్యక్రమాల ప్రత్యేకత అంటూ చాటిచెప్పుతున్నారు. ప్రజా సేవలో ప్రత్యేకతను చాటుతున్న ఉన్నతమైన న్యాయమూర్తి పేదలకు అండగా నిలవడంలో అందిస్తున్న సేవలపట్ల తనకు తానే తిరుగులేదని మరో మారు నిరూపించుకుంటున్నారు. అవకాశం దొరికినప్పుడు సేవ చేయడం కాకుండా అవకాశాన్ని కల్పించుకుని సేవ చేయడంలో ఎంతో నిజాయితీ దాగుందని తన తల్లిదండ్రుల పేర్ల మీద తన చివరి శ్వాస వరకు సేవా కార్యక్రమాలు కొనసాగిస్తూనే ఉంటానంటూ స్పష్టంగా వెల్లడించారు. సేవ చేయాలనే తపన వ్యక్తిగతంగా బలమైనదై ఉండాలి గాని సేవలో విశ్వాసం తనంతటతానే పుట్టుకొస్తుందని న్యాయమూర్తి బొమ్మతి భవాని సేవలు సమాజానికి గుర్తుకు చేస్తున్నాయి.

## ఇజ్రాయిల్ దాడులతో సనా విమానాశ్రయానికి రూ.50 కోట్ల నష్టం

సనా విమానాశ్రయంపై ఇజ్రాయిల్ అమానుష దాడులతో 500 మిలియన్ డాలర్లు (రూ.50 కోట్లు) నష్టం వాటిల్లిందని యెమెన్ తెలిపింది. విమానాశ్రయ జనరల్ డైరెక్టర్ ఖలీద్ అల్ షైఫ్ బుధవారం హౌతీ మీడియాతో మాట్లాడారు. శత్రువులు సనా విమానాశ్రయంలోని టెర్మినల్స్‌ను, అన్ని పరికరాలు మరియు డివైస్‌లను ధ్వంసం చేశారని అన్నారు. ఒక గిడ్డంగి కూడా పూర్తిగా నేలమట్టమైందని తెలిపారు. విమానాశ్రయానికి "తీవ్రమైన నష్టం" వాటిల్లడంతో తదుపరి నోటీసు వచ్చే వరకు విమానాశ్రయం అన్ని విమానాలను నిలిపివేస్తున్నట్లు డైరెక్టర్ ఎక్స్‌లో పేర్కొన్నారు. యెమెనియా ఎయిర్‌వేస్ మూడు విమానాల నష్టం వాటిల్లిందని, మొత్తం ఆరు విమానాలు ధ్వంసమయ్యాయని అన్నారు.

## ఆచార్య ఈసం నారాయణకు లోగో డిజైన్ కమిటీలో స్థానం




**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

కాకతీయ విశ్వవిద్యాలయ జంతు శాస్త్ర విభాగ ఆచార్యులు ఆచార్య ఈసం నారాయణకు జాకారం గ్రామం, ములుగు జిల్లాలో కేంద్ర ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేసిన "సమ్మక్క సారక్క సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ" విశ్వవిద్యాలయ లోగో తయారు చేసే ముగ్గురు లోగో డిజైన్ కమిటీలో ఒకరిగా నియమిస్తూ, సమ్మక్క సారక్క సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య వై.ఎల్. శ్రీనివాస్ నుంచి ఉత్తర్వులు అందుకునట్టు ఆచార్య నారాయణ తెలిపారు, ఆచార్య నారాయణను వైస్ ఛాన్సలర్ ఆచార్య. కే. ప్రతాప్ రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం తో పాటు పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు అబినందించారు.

## ట్రంప్‌తో నిర్మాణాత్మక చర్చలు

ఒట్టావా : అమెరికా అధ్యక్షులు డొనాల్డ్ ట్రంప్‌తో విస్తృతాంశాలపై నిర్మాణాత్మక చర్చలు జరిపినట్లు కెనడా ప్రధాని మార్క్ కార్నె మంగళవారం తెలిపారు. అయితే టారిఫ్‌ల ఎత్తివేతపై, కెనడాను అమెరికా 51వ రాష్ట్రంగా కలిపేసుకుంటామనే అంశాలపై ఇరువురు నేతల మధ్య విభేదాలు అలాగే వున్నాయని సిబిసి న్యూస్ తెలిపింది. సమావేశానంతరం వాషింగ్టన్‌లో పత్రికా సమావేశంలో మాట్లాడుతూ కార్నె, రాబోయే వారాల్లో మరిన్ని సార్లు సంప్రదింపులు జరపాలని తాను, ట్రంప్ నిర్ణయించామని చెప్పారు. అలాగే జి7 సదస్సులో కూడా ముఖాముఖి భేటీ కానున్నట్లు చెప్పారు. ట్రంప్ తానేది మాట్లాడాలనుకుంటే అది మాట్లాడతారని వ్యాఖ్యానిస్తూ 51వ రాష్ట్రమన్న ఐడియా పదే పదే పునరుద్ఘాటించడం వల్ల ఉపయోగమేమీ లేదన్నారు. రెండు సార్వభౌమ దేశాల మధ్య చర్చలు జరుగుతున్నాయని ఆయన అర్థం చేసుకున్నారని అన్నారు. వాణిజ్య యుద్ధాన్ని ముగించే విషయంలో పురోగతి సాధించారా అన్న ప్రశ్నకు సమాధానమిస్తూ, పరిష్కారాలు కనుగొనేందుకే జరిగిన చర్చలివని వ్యాఖ్యానించారు. కాగా ట్రంప్ మాత్రం టారిఫ్‌లు కొనసాగుతాయనే స్పష్టం చేశారని, ఆ విషయమై తాము చూడాల్సి వుందని కార్నె చెప్పారు.



# తెలంగాణ పర్యాటకానికి పెద్దపీట





**అందాల పోటీల నేపథ్యంలో ప్రత్యేక ఏర్పాట్లు**
**ఆయా ప్రాంతాలను సందర్శించేలా కార్యక్రమాలు**

**హైదరాబాద్,మే8(జై భీమ్ న్యూస్):**

అంతర్జాతీయ అతివల అందాల పోటీలతో తెలంగాణ టూరిజానికి మహర్దశ పట్టనుంది. ఇక్కడికి వచ్చే వారంతా తెలంగాణ లోని ప్రధాన పర్యాకట కేంద్రాలను సందర్శించనుండంతో వాటి ప్రాముఖ్యత ప్రపంచానికి తెలియనుంది. ముఖ్యంగా గ్రామీణ పర్యాటకం వెలుగులోకి రానుంది. తెలంగాణ ప్రభుత్వం కూడా ఇందుకు అనుగుణంగా భారగా ఏర్పాట్లు చేసింది. ఆహుతును పర్యాటక ప్రాంతాలకు తీసుకుని వెళ్లేలా ఏర్పట్లు చేసింది. తెలంగాణ పర్యాటకం అంటే రాజధాని హైదరాబాద్ మాత్రమే. మిస్ వరల్డ్ ఈవెంట్ ల నిర్వహణను పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ పర్యాటకంను ప్రపంచ వ్యాప్తంగా ప్రమోట్ చేసేందుకు ప్రాధాన్యత ఇస్తోంది. తెలంగాణ గ్రామీణ సాంస్కృతిక, చారిత్రక, పర్యాటక వైభవంను ప్రపంచానికి పరిచయం చేసేందుకు మిస్ వరల్డ్ ఈవెంట్‌ను అందివచ్చిన అద్భుత అవకాశంగా రాష్ట్ర ప్రభుత్వం ఉపయోగించుకునేందుకు ఇప్పటికే ప్రణాళికలు సిద్ధం చేసింది.ప్రపంచ వ్యాప్తంగా తెలంగాణ గ్రామీణ పర్యాటక ప్రదేశాలకు విశేష ప్రచారం దక్కనుంది. తెలంగాణ సాంస్కృతిక వైభవం, చారిత్రక గాథలు, ఆధునిక అభివృద్ధి, పర్యాటక ప్రాముఖ్యతను ప్రపంచానికి తెలుపడంతో పాటు- తెలంగాణ గ్రామీణ పర్యాటక ప్రదేశాలను ప్రపంచ పటంలో ప్రముఖంగా నిలిపే అవకాశం లభిస్తుంది. నాగార్జునసాగర్ బుద్ధవనం , బౌద్ధ థీమ్ పార్క్, బౌద్ధ సంస్కృతి , ఆధ్యాత్మికతకు ప్రత్యేకించిన ఆకర్షణ. ఇది బుద్ధుని విగ్రహాలు, స్థూపాలు, ధ్యాన మండపాలతో కూడిన ప్రశాంత వాతావరణాన్ని సృష్టిస్తుంది. ఇక్కడి థీమ్ పార్క్ బుద్ధుని జీవితం, బోధలు, బౌద్ధ కళ, సంస్కృతిని సజీవంగా ప్రదర్శిస్తుంది. ఈ ప్రాజెక్టు పర్యాటక రంగాన్ని బలపరుస్తూ, సాంస్కృతిక మార్పిడి, ఆర్థిక అభివృద్ధికి దోహదపడుతోంది. ఆధ్యాత్మిక శాంతి, జ్ఞానోదయం కోసం ప్రయత్నిస్తున్నవారికి ఇది ఒక ఆదర్శ స్థలం. హన్మకొండ జిల్లా కేంద్రంలో ఉన్న వేయి స్థంభాల గుడి, కాకతీయ రాజవంశం శిల్పకళా వైభవానికి నిదర్శనం. రుద్రదేవ మహారాజు 12వ శతాబ్దంలో నిర్మించిన ఈ గుడి శివుడు, విష్ణువు సూర్యదేవుడికి అంకితమైంది. ప్రత్యేకమైన త్రికూటాకార నిర్మాణంతో, నక్షత్ర ఆకారపు వేదికపై నిలిచి ఉంది. గర్భగుడి చుట్టూ 1000కు పైగా సున్నితంగా చెక్కబడిన స్థంభాలు ఉన్నాయి. ప్రధాన ఆకర్షణ ఏకశిలా నంది విగ్రహం, ఇది శిల్పుల నైపుణ్యాన్ని చాటుతుంది. ఈ దేవాలయం తురుష్కుల దండయాత్రలో కొంత భాగం నాశనమై, 20వ శతాబ్దంలో పునరుద్ధరించబడింది. ప్రాచీన భారతీయ వాస్తుశిల్పం అద్భుతమైన నమూనాగా నిలిచింది. కాకతీయ రాజవంశం వాస్తుశిల్ప వైభవానికి అద్భుతమైన నిదర్శనమే వరంగల్ కోట. 13వ శతాబ్దంలో నిర్మించబడిన ఈ కోట కాకతీయుల రాజధానిగా, వ్యూహాత్మక స్థానంగా పనిచేసింది. 3 కిలోమీటర్లకు పైగా విస్తరించిన భవ్యమైన ప్రాకారాలు, దీని గొప్పతనాన్ని ప్రతిబింబిస్తాయి. కాకతీయ కళాతోరణం అనే సూక్ష్మశిల్పాలు కలిగిన తోరణం ఈ కోటకు ప్రత్యేక ఆకర్షణ. స్వయంభూ దేవాలయంలోని శివలింగం భక్తులకు పవిత్ర తీర్థస్థలం. కోటలోని ధాన్యాగారాలు, సరుకు గిడ్డంగులు ఆ కాలపు సంపదను తెలియ జేస్తున్నాయి. తెలంగాణ సంపన్న సాంస్కృతిక వారసత్వానికి ఈ కోట ఒక జీవంత ముద్ర. చారిత్రక ప్రాధాన్యత, శిల్ప సౌందర్యం కారణంగా ప్రతి ఒక్కరూ ఇక్కడికి తప్పక వెళ్లాల్సిన ప్రదేశంగా ఇది నిలిచింది. ములుగు జిల్లా పాలంపేట వద్ద ఉన్న రామప్ప గుడి, కాకతీయ సామ్రాజ్యం వాస్తు శిల్ప సంపదకు ప్రతీక. ఇది 13వ శతాబ్దంలో గణపతి దేవ మహారాజు పాలనలో నిర్మించబడింది. ఈ శివాలయానికి ప్రధాన శిల్పి రామప్ప పేరు మీదుగా ప్రసిద్ధి చెందింది. ఇక్కడి శిల్పాలు, సుందరమైన నృత్య ముద్రలు, పురాణ కథలను చిత్రించే శిల్పాకృతులు అద్భుతంగా ఉంటాయి. 2021లో యునెస్కో ప్రపంచ వారసత్వ స్థలంగా గుర్తించబడిన ఈ దేవాలయం చుట్టూ సహజ సుందరమైన చెరువు, హరిత వనాలు ఉన్నాయి. పోచంపల్లి ప్రాంతంలో నేతన్న మేధస్సుతో తయారయ్యే పోచంపల్లి ఇక్కత్ చీరలు ప్రపంచ ప్రసిద్ధి చెందాయి. 200 ఏళ్లకు పైగా చరిత్ర కలిగిన ఈ నేతకళలో నూలు లేదా పట్టుదారాలను డైలో ముందుగా రంగు వేసి, సంక్లిష్టమైన జ్యామితీయ నమూనాలతో నేస్తారు. 120 దేశాల ప్రతినిధులు హాజరయ్యే.. 150కి పైగా దేశాల్లో ప్రత్యక్ష ప్రసారం అయ్యే మిస్ వరల్డ్ పోటీలు ఈవెంట్‌లో తెలంగాణ రాష్ట్రంలోని వరంగల్, గ్రామీణ పర్యాటకంకు ప్రపంచ వ్యాప్తంగా ప్రముఖంగా ప్రమోట్ చేసేందుకు , పెద్ద ఎత్తున విదేశీ పర్యాటకులను ఆకర్షించుకునేందుకు తద్వారా గ్రామీణ ముఖ చిత్రాన్ని మార్చేందుకు అధికారులు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించారు. మిస్ వరల్డ్ పోటీలలో భాగంగా వరంగల్ , హన్మకొండ , ములుగు, యాదాద్రి భువనగిరి, మహబూబ్ నగర్ జిల్లాలోని పర్యాటక ప్రదేశాలను షోకేజ్ కు చేసేందుకు రాష్ట్రంలోని ప్రముఖ పర్యాటక ప్రదేశాలను మిస్ వరల్డ్ కంటెస్టెంట్‌లు సందర్శించనున్నారు. మిస్ వరల్డ్ ఈవెంట్‌లో భాగంగా ఈనెల 12న ఆధ్యాత్మిక టూరిజానికి చిహ్నంగా ఉన్న నాగార్జునసాగర్‌లోని బుద్ధవనాన్ని, బుద్ధిష్ట థీమ్ పార్కును మిస్ వరల్డ్ కంటెస్టెంట్లు సందర్శించనున్నారు. అలాగే ఈ నెల 14న చారిత్రక, ఆధ్యాత్మిక నగరం వరంగల్‌లోని వెయ్యి స్థంభాల గుడి, వరంగల్ పోర్టును సందర్శిస్తారు. ఇదే రోజు వరంగల్ జిల్లాలో యునెస్కో వారసత్వ సంపదగా గుర్తింపు పొందిన రామప్ప ఆలయంను సందర్శిస్తారు. అక్కడే ఏర్పాటు- చేసిన పేరిణి నృత్యంను తిలకిస్తారు. 15న యాదగిరిగుట్ట ఆలయాన్ని సందర్శిస్తారు. హ్యాండ్లూమ్ ఎక్స్‌పీరియన్సల్ టూర్‌లో భాగంగా పోచంపల్లిలో చేనేత వస్త్రాల తయారీని, ప్రదర్శనను ప్రత్యక్షంగా తిలకిస్తారు. 16న మహబూబ్‌నగర్ జిల్లాలోని పిల్లలమర్రి వృక్షాన్ని సందర్శిస్తారు. 21న శిల్పారామంలో తెలంగాణ కళాకారుల చే నిర్వహించే ఆర్ట్స్ , క్రాఫ్ట్స్ వర్క్ షాప్‌కు హాజరవుతారు. స్వయంగా వాటి తయారీలో భాగమై ప్రత్యక్షంగా తయారీ గురించి తెలుసుకుంటారు. మొత్తంగా తెలంగాణ టూరిజానికి ప్రాముఖ్యత ఏర్పడనుంది.

# పౌరులకు జాతీయ జెండాతో అంత్యక్రియలు చేస్తారా

**శవపేటికలపై పాక్ జెండాలు కప్పడంలో అర్థం ఏమిటో**
**పాకిస్థాన్‌లో ఇలాంటి ఆచారం ఉందేమో**
**ఉగ్రవాదులు లక్ష్యంగానే భారత్ దాడులు**
**గతంలో దాడులకు సంబంధించిన వివరాలు ఎన్నో ఇచ్చాం**
**పాక్ దేనికి సరైన సమాధానం ఇవ్వలేక పోయింది**
**విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ వెల్లడి**

**న్యూఢిల్లీ,మే8(జై భీమ్ న్యూస్) :**

పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా 'ఆపరేషన్ సిందూర్' పేరుతో భారత్ చేపట్టిన సైనిక దాడుల్లో కేవలం ఉగ్రవాదులను మాత్రమే హతమార్చినట్లు- విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ తెలిపారు. పౌరులు చనిపోయారన్న పాకిస్థాన్ ఆరోపణలను ఆయన ఖండించారు. భారత సైనిక దాడుల్లో మరణించిన ముగ్గురు ఉగ్రవాదుల అంత్యక్రియలకు పాకిస్థాన్ ఆర్మీ అధికారులు హాజరైన చిత్రాన్ని విక్రమ్ మిస్రీ ప్రదర్శించారు. శవపేటికలపై పాకిస్థాన్ జెండాలు కప్పి ప్రభుత్వ లాంఛనాలతో పౌరులకు అంత్యక్రియలు నిర్వహిస్తారా అని ప్రశ్నించారు. మే 7న భారత్ జరిపిన సైనిక దాడులన్నీ జాగ్రత్తగా ఎంచుకున్న ఉగ్రవాద మౌలిక సదుపాయాలు, ఉగ్రవాద లక్ష్యాలపైనే అని విక్రమ్ మిస్రీ స్పష్టం చేశారు. 'ఈ దాడుల్లో ఎవరైనా పౌరులు చనిపోతే, ఈ చిత్రం మీ అందరికీ ఎలాంటి సందేశాన్ని పంపుతుందో నాకు ఆశ్చర్యంగా ఉంది. ఇది అడగాల్సిన ప్రశ్న. పౌరుల అంత్యక్రియల్లో శవపేటికలపై పాకిస్థాన్ జెండాలు కప్పి, ప్రభుత్వ గౌరవం ఇవ్వడం కూడా వింతగా ఉంది. హతమైన వ్యక్తులు ఉగ్రవాదులే. అలాంటి ఉగ్రవాదులకు ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు బహుశా పాకిస్థాన్‌లో ఒక ఆచారం కావచ్చు. ఇది మాకు పెద్దగా అర్థం కాలేదు' అని అన్నారు. అలాగే మతపరమైన ప్రదేశాలపై భారత్ దాడి చేసిందన్న పాకిస్థాన్ ఆరోపణలను కూడా విక్రమ్ మిస్రి ఖండించారు. ఇది పూర్తిగా అబద్ధమని అన్నారు. కేవలం ఉగ్రస్థావరాలు లక్ష్యంగా దాడులు సాగాయని అన్నారు. ఇకపోతే పాక్ దాడులను సమర్థంగా తిప్పికొట్టామన్నారు. ఈ పాక్ సైన్యం కాల్పుల్లో 16 మంది మృతి చెందినట్లు తెలిపారు. పహల్గామ్ దాడులకు పాల్పడింది తామేనని ఆర్‌టిఎ ప్రకటించిందని, అది లష్కరే తోయిబాకు అనుబంధ సంస్థ అని తెలిపారు. అయితే, అంతర్జాతీయ సమాజానికి పాక్ తప్పుడు సమాచారం ఇస్తోందన్నారు. ఉగ్రవాదులతో తమక సంబంధాలు లేవని పాక్ బుకాయిస్తోందన్నారు. పాక్‌లో టెర్రరిస్టులు లేరని ఆ దేశ మంత్రి నిస్సిగ్గుగా చెబుతున్నారని.. అనేక దాడుల్లో పాక్ ప్రమేయం ఉందని చాలా సార్లు రుజువైందని వివరించారు. ఉగ్రవాదులకు ఆశ్రయం ఇస్తున్నదే పాకిస్తాన్ అన్నారు. ముంబై సహా భారత్ లో జరిగిన పలు దాడులపై పాక్ హస్తం ఉందన్నారు. ఉగ్రవాదుల డిఎన్ఎ రికార్డులు, వారి అడ్రస్సులు పాక్‌కు అందించామని.. కానీ పాకిస్తాన్ ఏ అంశంలోనూ స్పందించేదని పేర్కొన్నారు. పాక్ ఏ తీవ్రతతో దాడి చేసిందో అదే తీవ్రతతో ప్రతిదాడి చేశామన్నారు. ఉగ్రసంస్థ గురించి ఐరాసకు పూర్తి సమాచారం ఇచ్చామని తెలిపారు. పాక్ పౌరులు తమ టార్గెట్ కాదని కేవలం ఉగ్రస్థావరాలు మాత్రమే టార్గెట్ చేశామని విక్రమ్ మిస్రీ వివరించారు.

# 11నుంచి పాడేరు మోదకొండమ్మ జాతర

**సిఎం చంద్రబాబకు ఆహ్వాన పత్రిక అందచేత**
**వివరాలు వెల్లడించిన మంత్రి గుమ్మిడి సంధ్యారాణి**

**అమరావతి,మే8(జై భీమ్ న్యూస్):**

ఆంధ్రప్రదేశ్‌లో గతంలో ఎన్నడూ లేని విధంగా పాడేరులోని మోద కొండమ్మ అమ్మవారి జాతరను ఘనంగా నిర్వహిస్తామని మహిళా, శిశు, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి గురువారం అమరావతిలో వెల్లడించారు. మే 11 నుంచి 13వ తేదీ వరకు మూడు రోజులపాటు- ఈ అమ్మవారి జాతర ఉత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు సర్వం సిద్ధం చేశామన్నారు. మరోవైపు.. ఈ జాతరను రాష్ట్ర పండుగగా నిర్వహిస్తున్న నేపథ్యంలో సీఎం చంద్రబాబుకు గురువారం మంత్రి గుమ్మడి సంధ్యారాణి ఆహ్వాన పత్రిక అందిజేశారు.అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరులోని గిరిజనుల కొంగు బంగారంగా పూజలందుకునే ఈ అమ్మ వారి జాతరను ఏపీ ప్రభుత్వ పండుగగా కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ఈ సారి అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు- ఆమె వివరించారు. అమ్మవారికి పసుపు, కుంకుమ ఇచ్చి మూడు రోజులపాటు- ఉత్సవాలు నిర్వహిస్తామన్నారు. గిరిజన సాంప్రదాయ వంటలు అన్నం, పప్పు, బూరెలు, అరిసెలు, అట్లు- నైవేద్యంగా సమర్పిస్తామని చెప్పారు. తెలంగాణాలో సమ్మక్క, సారలమ్మ తరహాలోని ఆంధప్రదేశ్‌లోనూ మోదకొండమ్మ అమ్మవారి జాతర నిర్వహిస్తున్నట్లు- తెలిపారు. దేవాలయం ఒకచోట, అమ్మవారి పాదాలు మరోక చోట ఉండడం ఈ గిరిజన జాతర ప్రత్యేకతలన్నారు. పాడేరు గ్రామ పొలిమేరల్లో అమ్మవారి పాదాలకు పూజ చేశాక జాతరకు రావడం అనవాయితీగా వస్తుందని మంత్రి గుమ్మడి సంధ్యారాణి వివరించారు. కూటమి సర్కార్ అధికారంలోకి వచ్చాక అమ్మవారి జాతరను ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని నిర్ణయించామన్నారు. ఈ జాతరకు ఒడిశాతోపాటు- ఏపీ నలుమూలల నుంచి దాదాపు 5 లక్షల మంది గిరిజనులు హాజరవుతారని అంచనా వేస్తున్నట్లు- చెప్పారు.

# ఆపరేషన్ సిందూర్‌లో చిరకాల ఉగ్రవాది హతం

**కాందహార్ విమాన హైజాకర్ అబ్దుల్ రవూఫ్ మృతి**

**న్యూఢిల్లీ,మే8(జై భీమ్ న్యూస్):**

ఆపరేషన్ సిందూర్‌లో భారత్ చిరకాల ప్రతీకారం కూడా తీరింది. 1999లో ఇండియన్ ఎయిర్‌లైన్స్ విమానం ఐసీ-814 హైజాక్‌కు మాస్టర్‌మైండ్, జైషే ఉగ్రవాది అబ్దుల్ రవూఫ్ అజహర్ కూడా హతమయ్యాడు. బహావల్‌పుర్‌లోని మర్కజ్ సుబాన్ కాంప్లెక్స్‌పై భారత్ విరుచుకుపడింది. ఈ దాడిలో జైషే మొహమ్మద్ చీఫ్ మసూద్ అజర్ కుటుంబ సభ్యులు, సన్నిహితులు కలిపి 14 మంది మరణించారు. వీరిలో రవూఫ్ అజహర్ కూడా ఉన్నట్లు- తెలుస్తోంది. ఈ దాడిలో అజహర్ సోదరి, ఆమె భర్త, మేనల్లుడు, అతడి భార్య సహా పలువురు మృతి చెందినట్లు- చెబుతున్నారు. రవూఫ్ అజహర్ పలు ఉగ్రదాడుల్లో నిందితుడు. వాల్‌స్ట్రీట్ జర్నల్ పత్రిక జర్నలిస్టు డేనియల్ పెర్ల్ హత్యలో ఇతడు కూడా ఉన్నాడు. 2002లో ఉగ్రవాదంపై రీసెర్చి చేస్తున్న పెర్ల్ కొంత మంది మతపెద్దలను కలిసేందుకు పాక్‌లోని కరాచీకి వెళ్లాడు. కాందహార్ హైజాక్ సందర్భంగా ఉగ్రవాదులు విడిపించిన ఒమర్ షేక్ ఓ హోటల్ నుంచి పెర్ల్‌ను కిడ్నాప్ చేసి హత్య చేశాడు. 1999లో జరిగిన ఐసీ814 విమాన హైజాక్‌లో కూడా రవూఫ్ అజహర్ హస్తం ఉంది. ఐదుగురు పాక్ ఉగ్రవాదులు నేపాల్‌లో ఇండియన్ ఎయిర్‌లైన్స్ విమానాన్ని హైజాక్ చేసి కాందహార్‌కు చేర్చారు. అక్కడి నుంచి భారత ప్రభుత్వంతో చర్చలు జరిపి.. భారత జైళ్లలో ఉన్న మసూద్ అజహర్, అహ్మద్ ఒమర్ సయీద్ షేక్, ముస్తాక్ అహ్మద్ జర్గర్ అనే ఉగ్రవాదులను విడిపించుకొని తీసుకెళ్లారు. ఆ తర్వాతే మసూద్ అజహర్ జైషే ఉగ్రవాద సంస్థను స్థాపించాడు. ఇక 2001లో జరిగిన పార్లమెంట్‌పై దాడి, 2016లో పఠాన్ కోట్ దాడి, 2019లో పుల్వామా బాంబింగ్ వంటి ఉగ్ర ఘటనల్లో రవూఫ్ ప్రమేయం ఉంది. ప్రస్తుతం జైషే మొహమ్మద్ కీలక కమాండర్‌గా వ్యవహరిస్తున్నాడు.

# శ్రీసిటీలో ఎల్జీ ఎలక్ట్రానిక్స్‌శంకుస్థాపన

**ఆవిష్కరణలు పెట్టుబడులతో భవిష్యత్‌కు బాటలు**
**కార్యక్రమంలో మంత్రి లోకేశ్ వెల్లడి**

**తిరుపతి,మే8(జై భీమ్ న్యూస్):**

ఆవిష్కరణ, పెట్టుబడి కలిసేచోట భవిష్యత్తు రూపుదిద్దుకుంటుందని మంత్రి నారా లోకేశ్ అన్నారు. శ్రీసిటీలో ఎల్జీ ఎలక్ట్రానిక్స్ యూనిట్‌కు శంకుస్థాపన చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో సృష్టించే ప్రతి ఉద్యోగం, ఆవిష్కరణ ద్వారా ఏపీని ఎలక్ట్రానిక్ పవర్‌హౌస్‌గా మార్చేందుకు బాటలు వేస్తున్నామన్నారు. ఈరోజు ఎల్జీ యూనిట్‌కు మాత్రమే కాదు.. ఏపీ భవిష్యత్తు కోసం కొత్త పునాదులు వేస్తున్నాం. ఈ కార్యక్రమం ఒక నిర్మాణ ప్రాజెక్టు కంటే పెద్దది. ఇది రాష్ట్రంతో పాటు- దేశ పారిశ్రామిక వృద్ధి, సాంకేతిక పురోగతిలో ఒక మైలురాయి. రూ.5వేల కోట్లకు పైగా పెట్టుబడితో రాష్ట్రానికి ప్రపంచస్థాయి తయారీ యూనిట్‌ను ఎల్జీ తీసుకొచ్చింది. 'మేడ్ ఇన్ ఆంధ్రా నుంచి మేడ్ ఫర్ ది వరల్డ్' వరకు మా జైత్రయాత్ర కొనసాగుతుందని లోకేశ్ అన్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తొలి ప్రధాన విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల్లో ఒకటిగా శ్రీసిటీ- యూనిట్‌లో ఎల్జీ ఆవిష్కృతమైంది. పారిశ్రామిక రంగంలో వేగం, బలమైన మౌలిక సదుపాయాలు, ఏపీ భవిష్యత్తుపై సీఎం చంద్రబాబు నిబద్ధతకు ఇది అద్దం పడుతోంది. సులభతరమైన వ్యాపారానికి హామీ ఇవ్వడంతో పాటు- స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానాలను అనుసరిస్తున్నామని లోకేశ్ అన్నారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో మంత్రి నారా లోకేష్ ఇగురువారం పర్యటించారు. యువగళం పాదయాత్రలో భాగంగా నారా లోకేష్ ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నారు. రూ. 839 కోట్లతో ఐదు అనుబంధ యూనిట్లను ఏర్పాటు చేయనున్నారు. ఎల్జీ ఎలక్ట్రానిక్స్ కంపెనీకి భూమి పూజ చేయడంతో 20 లక్షల ఉద్యోగాల లక్షయాన్ని చేరుకునే దిశగా రాష్ట్రంలో మరో అడుగు పడింది. రూ. 5,001 కోట్ల పెట్టుబడిలో భాగంగా 2 వేల ఉద్యోగావకాశాలను కల్పించనున్నారు. ఎల్జీ తమ సంస్థలు ఏర్పాటు- చేయడంతో ఇక్కడ ఎల్జీ సిటీ- ఏర్పడనుందని లోకేశ్ అన్నారు. విదేశీ సంస్థల ప్రతినిధుల రాకపోకలకు రాబోయే నాలుగు సంవత్సరాల్లో తిరుపతికి అంతర్జాతీయ విమానయానం పెరిగేలా చేస్తామని చెప్పారు. పరిశ్రమలు తీసుకు రావటానికి మంత్రులు, కలెక్టర్లు మాత్రమే కాదని..ప్రతి నియోజక వర్గం మరో నియోజక వర్గంతో పోటీ- పడాలని అన్నారు. పరిశ్రమల ఏర్పాటు-కు అన్ని రకాలుగా తోడ్పాటు- అందిస్తామని తెలిపారు. ఎల్జీ సంస్థ రూ.5000 కోట్లతో ఏర్పాటు- చేస్తున్న పరిశ్రమ ఆంధప్రదేశ్‌కు మరిన్ని పెట్టుబడులు పెట్టే నమ్మకాన్ని తెచ్చిందని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో మంత్రి నారా లోకేష్ పర్యటిస్తున్న నేపథ్యంలో ముందస్తు అనుమతితో కేబినెట్‌కు రావడం లేదని సమాచారం ఇచ్చారు. శుక్రవారం సత్య సాయి జిల్లాలో సీఎం చంద్రబాబు పర్యటన నేపథ్యంలో ఆ ఏర్పాట్లను పర్యవేక్షించేందుకు కేబినెట్ సమావేశానికి మరో మంత్రి పయ్యావుల కేశవ్ హాజరు కాలేదు. విదేశీ పర్యటనలో ఉన్న కారణంగా కేబినెట్ భేట-కి మరో మంత్రి సత్య కుమార్ యాదవ్ హాజరుకాలేదు. ఈ మేరకు మంత్రులు ముందస్తు అనుమతి పొందారు.

# పాక్ డ్రోన్ దాడులను తిప్పికొట్టిన రక్షణశాఖ

**లాహోర్‌లోని ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థ ధ్వంసం**
**పాక్ రక్షణ వ్యవస్థను లక్ష్యంగా చేసుకుని దాడులు**
**భారత్‌లో పలు ప్రాంతాల్లో పాక్ డ్రోన్ దాడులు**
**సమర్థంగా తిప్పికొట్టిన రోణ దళాలు**
**ఆయా ప్రాంతాల్లో డ్రోన్ శకలాల సేకరణలో అధికారులు**
**భారత్ దాడులతో బెంబేలెత్తుతున్న పాక్**

**న్యూఢిల్లీ,మే8(జై భీమ్ న్యూస్):**

భారత్ ప్రతీకార దాడులతో బెంబేలెత్తుతున్న పాకిస్థాన్‌కు మరో ఎదురుదెబ్బ తగిలింది. భారత సైనిక స్థావరాలే లక్ష్యంగా డ్రోన్లు, క్షిపణులతో దాడులకు యత్నించిన దాయాదికి చుక్కెదురైంది. ఈ క్రమంలోనే పాకిస్థాన్‌లోని ఆయా ప్రాంతాల్లో మోహరించిన గగనతల రక్షణ వ్యవస్థలను భారత సైన్యం లక్ష్యంగా చేసుకుంది. దీంతో లాహోర్‌లోని ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థ ధ్వంసమైనట్లు- భారత రక్షణశాఖ వర్గాలు వెల్లడించాయి. చైనాకు చెందిన హెచ్‌క్యూ-9 రక్షణ వ్యవస్థలను ఉపయోగిస్తున్న పాకిస్థాన్.. భారత్‌లోని సరిహద్దు రాష్ట్రాల్లో డ్రోన్లు, క్షిపణి దాడులకు యత్నించింది. అవంతిపుర, శ్రీనగర్, జమ్మూ, పఠాన్‌కోట్, అమృత్‌సర్, కపుర్తలా, జలంధర్, అదామ్‌పుర్, భఠిండా, చండీగఢ్, నాల్, ఫలోడి, భుజ్ తదితర ప్రాంతాల్లోని సైనిక స్థావరాలను లక్ష్యంగా చేసుకునేందుకు యత్నించింది. అయితే.. వీటిని ఇంటిగ్రేటెడ్ కౌంటర్ యూఏఎస్ గ్రిడ్, గగనతల రక్షణ వ్యవస్థలతో సమర్థంగా అడ్డుకున్నట్లు రక్షణశాఖ వెల్లడించింది. పాకిస్థాన్ దాడులకు రుజువుగా వీటి శకలాలను ఆయా ప్రాంతాల నుంచి సేకరిస్తున్నట్లు తెలిపింది. ఈ క్రమంలోనే భారత్ ప్రతీకార దాడులకు దిగింది. పాకిస్థాన్‌లో వివిధ ప్రాంతాల్లో ఉన్న గగనతల రక్షణ రాడార్‌లు, వ్యవస్థలను లక్ష్యంగా చేసుకొని సైన్యం విరుచుకుపడింది. లాహోర్‌లోని ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థ ధ్వంసం అయినట్లు- విశ్వసనీయంగా తెలిసింది. మరోవైపు నియంత్రణ రేఖ వెంట కాల్పుల విరమణ ఉల్లంఘిస్తూ పాకిస్థాన్ దాడులను ముమ్మరం చేసింది. జమ్మూ కశ్మీర్‌లోని రాజౌరీ, మెంధార్, పూంచ్, ఉరి, బారాముల్లా, కుప్వారా ప్రాంతాల్లో మోర్టార్లు, భారీ ఫిరంగులతో దాడులుచేస్తోంది. వీటిలో ఇప్పటివరకు 16 మంది సామాన్య పౌరులు ప్రాణాలు కోల్పోయారు. ఇదిలావుంటే కరాచీ, లాహోర్, సహా ఇతర ప్రధాన నగరాలపై దాడి చేయడానికి భారతదేశం డ్రోన్‌లను ఉపయోగించిందని పాకిస్తాన్ పేర్కొంది. పాకిస్తాన్, పాకిస్తాన్ ఆక్రమిత కశ్మీర్ లోని తొమ్మిది ఉగ్రవాద శిబిరాలపై భారత సాయుధ దళాలు క్షిపణి దాడులు చేసిన ఒక రోజు తర్వాత, లాహోర్, కరాచీలపై భారతదేశం డ్రోన్ దాడులు ప్రారంభించిందని పాకిస్తాన్ సైన్యం పేర్కొంది. ఇలా ఉండగా, భారత్ ఆపరేషన్ సిందూర్ కొనసాగిస్తోంది. పాక్ కు చుక్కలు చూపిస్తోంది. పాక్ దాడులను తిప్పికొడుతూ భారత్ భారీగా ఎదురుదాడులు చేస్తోంది. తాజాగా పాక్ ఆర్మీ హెడ్ క్వార్టర్‌పై భారత్ డ్రోన్ దాడి చేసింది. పాక్ ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్‌ను ధ్వంసం చేసింది. అటు-, రావల్పిండి హెడ్ క్వార్టర్ పైనా భారత్ డ్రోన్ దాడి చేసింది. దీంతో పాకిస్థాన్ మీడియా ముందుకొచ్చి ప్రపంచ దేశాలతో లబోదిబోమంటూ మొరపెట్టుకుంటోంది. లాహోర్, కరాచీ ఇంకా పాకిస్థాన్ లోని ఇతర ప్రదేశాలలో భారత్ వరుస డ్రోన్ దాడులు నిర్వహించిందని పాకిస్తాన్ సైన్యం పేర్కొంది. మరోవైపు, కరాచీ విమానాశ్రయాన్ని సాయంత్రం 6 గంటల వరకు మూసివేసినట్లు- పాకిస్థాన్ ప్రకటించింది.

# ఆ పోస్టును అస్సలు నమ్మవద్దు



టెక్నాలజీ పెరిగే కొద్దీ ప్రజలు తమ పనులను చాలా సులువుగా చేసుకోగలుగుతున్నారు. గతంలో రోజంతా కష్టబడి చేసే పనులు.. నేడు నిమిషాల మీద జరిగిపోతున్నాయి. ఇదే సమయంలో సైబర్ నేరగాళ్లు విపరీతంగా పెరిగిపోయారు. వివిధ రకాల మోసాలతో బ్యాంకు ఖాతాల్లో డబ్బులను కాజేస్తున్నారు. ముఖ్యంగా ఏటీఎంల దగ్గర అనేక రకాల మోసాలు జరుగుతున్నాయి. వాటితో జాగ్రత్తగా ఉండాలని ప్రజలను ప్రభుత్వం హెచ్చరిస్తోంది. ఇటీవల సోషల్ మీడియాలో ఓ పోస్టు వైరల్ అవుతోంది. ఏటీఎంలో బ్యాంకు డెబిట్ కార్డును పెట్టే ముందు రద్దు చేయి బటన్ ను రెండు సార్లు నొక్కితే మోసాల బారిన పడకుండా ఉండొచ్చని దాని సారాంశం. అది నిజమేనా.. దాని వెనుక ఉన్న అసలు సంగతి ఏమిటో తెలుసుకుందాం. ఏటీటఎంలో లావాదేవీలు నిర్వహించే ముందు మెషీన్ లోని రద్దు చేయి అనే బటన్ రెండు సార్లు నొక్కితే మంచిదని ఇటీవల సోషల్ మీడియలో ఓ పోస్టు వైరల్ అవుతోంది. అది రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా విడుదల చేసినట్టు ప్రచారం జరుగుతోంది. దీంతో చాలామంది వినియోగదారులు దాన్ని నిజమనుకుంటున్నారు. ఏటీఎం వద్దకు వెళ్లినప్పుడు అలాగే చేస్తున్నారు. అసలు ఇది నిజమేనా అనే సందేహాన్ని కొందరు వ్యక్తం చేస్తున్నారు. సోషల్ మీడియా పోస్టు నేపథ్యంలో ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో (పీఐబీ) రంగంలోకి దిగింది. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న పోస్టును పరిశీలించింది. అనంతరం అది నకిలీ పోస్టుగా తేల్చింది. ఏటీఎం మెషీన్ లో అలా చేయడం వల్ల ఎలాంటి ప్రయోజనం ఉండదని వెల్లడించింది. రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఆ పోస్టు చేయలేదని కూడా తేల్చి చెప్పింది. సైబర్ నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. ఏటీటఎం వద్ద అపరిచితులను నమ్మవద్దని హెచ్చరించింది. టెక్నాలజీపై అవగాహన పెంచుకుని, దానికి అనుగుణంగా లావాదేవీలు నిర్వహిస్తే ఎలాంటి ఇబ్బందులు ఉండవని తెలిపింది. ఆధునిక కాలంలో పెరిగిన సాంకేతికతతో బ్యాంకు లావాదేవీలు చాలా సులువుగా జరుగుతున్నాయి. గతంలో డబ్బులను తీసుకోవాలంటే ఉదయాన్నే బ్యాంకుకు వెళ్లాల్సి వచ్చేది. అక్కడ లైన్ లో నిలబడి మన వంతు వచ్చాక డబ్బులను తీసుకునేవాళ్లం. ఈ పని చేయడానికి దాదాపు ఒక పూట సమయం పట్టేది. కానీ ఇప్పుడు పరిస్థితి మారిపోయింది. ప్రతి ఊరిలోనూ ఏటీటఎం లు వచ్చేశాయి. ఏ సమయంలోనైనా అక్కడకు వెళ్లి చాలా సులువుగా డబ్బులు తీసుకోవచ్చు. అయితే ఏటీఎం వద్ద అనేక మోసాలు జరుగుతున్న నేపథ్యంలో జాగ్రత్తల పేరుతో నకిలీ పోస్టులు కూడా సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. వాటితో కూడా చాలా జాగ్రత్తగా ఉండాలని అధికారులు చెబుతున్నారు.


## పిఎన్‌బి ఫలితాలు ఆకర్షణీయం తగ్గిన మొండి బాకీలు





ప్రభుత్వ రంగంలోని పంజాబ్ నేషనల్ బ్యాంక్ (పిఎన్‌బి) ఆకర్షణీయ ఆర్థిక ఫలితాలు ప్రకటించింది. గడిచిన ఆర్థిక సంవత్సరం (2024-25) మార్చితో ముగిసిన నాలుగో త్రైమాసికం (క్యూ4)లో రూ.4,567 కోట్ల నికర లాభాలు సాధించింది. ఇంతక్రితం ఏడాది ఇదే త్రైమాసికంలోని రూ.3,010.27 కోట్ల లాభాలతో పోల్చితే ఏకంగా 51.7 శాతం వృద్ధి నమోదయ్యింది. గడిచిన క్యూ4లో పిఎన్‌బి నికర వడ్డీ ఆదాయం (ఎన్ఐఐ) 3.8 శాతం పెరిగి 10,756.98 కోట్లుగా చోటు చేసుకుంది. 2024-25కు గాను రూ.2 ముఖ విలువ కలిగిన ఈక్విటీ షేర్‌పై రూ.2.90 లేదా 145 శాతం డివిడెండ్ చెల్లించడానికి పిఎన్‌బి బోర్డు ఆమోదం తెలిపింది. దీనికి వార్షిక సాధారణ సమావేశం (ఎజిఎం)లో వాటాదారుల అనుమతి లభించాల్సి ఉంటుంది. అదే విధంగా బేసల్ 111లో కంప్లయంట్ బాండ్స్‌ను జారీ చేయడం ద్వారా రూ.8,000 కోట్లు సమీకరించడానికి పిఎన్‌బి బోర్డు ఆమోదం తెలిపింది. 2025 మార్చి నాటికి బ్యాంక్ స్థూల నిరర్థక ఆస్తులు (జిఎన్‌పిఎ) 178 బేసిస్ పాయింట్లు మెరుగుపడి 3.95 శాతానికి తగ్గాయి. 2024 ఇదే మార్చి నాటికి 5.73 శాతం జిఎన్‌పిఎ చోటు చేసుకుంది. నికర నిరర్థక ఆస్తులు 0.73 శాతం నుంచి 0.40 శాతానికి పరిమితమయ్యాయి. గడిచిన క్యూ4లో గ్లోబల్ రుణాల జారీ 13.56 శాతం పెరిగి రూ.11,16,637 కోట్లకు చేరాయి. ఇవి 2024 మార్చి నాటికి రూ.9,83,325 కోట్లుగా ఉన్నాయి. ఆర్థిక సంవత్సరం 2024-25లో మొత్తం నికర లాభాలు రూ.16,630 కోట్లకు పెరిగాయి. ఇంతక్రితం ఏడాదిలో రూ.8,245 కోట్ల లాభాలతో పోల్చితే రెట్టింపు పైగా వృద్ధి సాధించినట్లయ్యింది. ఇదే సమయంలో రూ.1,20,285 కోట్లుగా ఉన్న మొత్తం ఆదాయం.. గడిచిన ఆర్థిక సంవత్సరంలో రూ.1,38,070 కోట్లుగా నమోదయ్యింది.

## పసిడి ప్రియులకు షాక్..

బులియన్ మార్కెట్‌లో బంగారం ధరలు పరుగులు పెడుతున్నాయి.. ఇటీవల గతంలో ఎన్నడూ లేని విధంగా ఆల్‌టైమ్ హైకి ఎగబాకి.. లక్ష మార్కు దాటిన విషయం తెలిసిందే.. ఆ తర్వాత పసిడి ధరలు క్రమంగా తగ్గుతూ వచ్చినట్లే వచ్చి.. మళ్లీ ఎగబాకుతున్నాయి. బులియన్ మార్కెట్‌లో బంగారం ధరలు పరుగులు పెడుతున్నాయి.. ఇటీవల గతంలో ఎన్నడూ లేని విధంగా ఆల్‌టైమ్ హైకి ఎగబాకి.. లక్ష మార్కు దాటిన విషయం తెలిసిందే.. ఆ తర్వాత పసిడి ధరలు క్రమంగా తగ్గుతూ వచ్చినట్లే వచ్చి.. మళ్లీ ఎగబాకుతున్నాయి.. వాస్తవానికి అంతర్జాతీయంగా జరుగుతున్న పరిణామాల ప్రకారం.. బంగారం, వెండి ధరల్లో ఎప్పటికప్పుడు మార్పులు, చేర్పులు జరుగుతుంటాయి. ఒక్కోసారి ధరలు తగ్గితే.. మరికొన్నిసార్లు పెరుగుతుంటాయి. ప్రస్తుతం బులియన్ మార్కెట్‌లో స్వచ్ఛమైన పసిడి ధర 99వేలకు పైగా ఉంది. మే 08 2025 గురువారం ఉదయం ఆరు గంటల వరకు పలు వెబ్‌సైట్లలో నమోదైన ధరల ప్రకారం.. ధరలు స్వల్పంగా పెరిగాయి.. దేశీయంగా 22 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ.90,760 గా ఉండగా.. 24 క్యారెట్ల పది గ్రాముల గోల్డ్ ధర రూ.99,010 గా ఉంది. వెండి కిలో ధర రూ.99,100లుగా ఉంది. పదిగ్రాముల బంగారంపై రూ.100, కిలో వెండిపై రూ.100 మేర ధర పెరిగింది. కాగా.. ప్రాంతాల వారీగా బంగారం, వెండి ధరల్లో వ్యత్యాసం ఉంటుంది. హైదరాబాద్‌లో 22 క్యారెట్ల బంగారం ధర రూ.90,760, 24 క్యారెట్ల ధర రూ.99,010 గా ఉంది. విశాఖపట్నం, విజయవాడ నగరాల్లో 22 క్యారెట్ల బంగారం ధర రూ.90,760, 24 క్యారెట్ల ధర రూ.99,010 గా ఉంది. ఢిల్లీలో 10 గ్రాముల 22 క్యారెట్ల పసిడి ధర రూ.90,910, 24 క్యారెట్ల ధర రూ.99,160 గా ఉంది. ముంబైలో 22 క్యారెట్ల ధర రూ.90,760, 24 క్యారెట్ల ధర రూ.98,010 గా ఉంది. చెన్నైలో 22 క్యారెట్ల ధర రూ.90,760, 24 క్యారెట్ల రేటు రూ.99,010 గా ఉంది. బెంగళూరులో 22 క్యారెట్ల ధర రూ.90,760, 24 క్యారెట్ల ధర రూ.99,010 గా ఉంది.




## స్టైలిష్ లుక్‌తో స్టన్నింగ్ ఫీచర్స్‌తో రియల్ మీ ఫోన్..



ఇటీవల కాలంలో యువత అధికంగా స్మార్ట్ ఫోన్స్ వాడుతున్నారు. ముఖ్యంగా భారతదేశంలో చాలా మంది బడ్జెట్ ఫ్రెండ్లీ స్మార్ట్ ఫోన్స్‌ను ఇష్టపడుతున్నారు. ఈ నేపథ్యంలో చాలా కంపెనీలు బడ్జెట్ ఫ్రెండ్లీ స్మార్ట్ ఫోన్స్ అధునాత ఫీచర్స్‌తో రిలీజ్ చేస్తున్నాయి. తాజాగా ప్రముఖ కంపెనీ రియల్ మీ సీ-75 పేరుతో అధునాతన ఫీచర్స్‌తో భారతదేశంలో కొత్త స్మార్ట్ ఫోన్‌ను రిలీజ్ చేసింది. ప్రముఖ స్మార్ట్ ఫోన్ కంపెనీ రియల్ మీ సీ-75 స్మార్ట్ ఫోన్ లాంచ్ చేయడంతో తన సీ-సిరీస్ స్మార్ట్ ఫోన్స్‌ను విస్తరించింది. సరసమైన ధరలోనే వచ్చే ఈ రియల్ మీ స్మార్ట్ ఫోన్ హెచ్‌డీ ప్లస్ డిస్ ప్లేతో వస్తుంది. అలాగే మీడియా టెక్ చిప్ సెట్ ద్వారా శక్తిని పొందుతుంది. ఈ స్మార్ట్ ఫోన్ ఆండ్రాయిడ్-15 ఆపరేటింగ్ సిస్టమ్ ఆధారంగా పని చేస్తుంది. అలాగే 6000 ఎంఏహెచ్ బ్యాటరీ ఈ స్మార్ట్ ఫోన్ ప్రత్యేకతగా ఉంటుంది. రియల్ మీ సీ-75 రెండు వేరియంట్లలో వస్తుంది. 4 జీబీ ం 128 జీబీ వేరియంట్ స్మార్ట్ ఫోన్ దర రూ.12,999గా ఉంటే 6 జీబీ ం 128 జీబీ వేరియంట్ ధర రూ. 13,999గా ఉంది. ఈ స్మార్ట్ ఫోన్ లిల్లీ వైట్, మిడ్నైట్ లిల్లీ, పర్పుల్ బ్లోసమ్ కలర్ ఆప్షన్లలో వస్తుంది. ఈ స్మార్ట్ ఫోన్ రియల్ మీ అధికారిక వెబ్‌సైట్‌తో పాటు ఫ్లిప్ కార్ట్, రిటైల్ దుకాణాల ద్వారా కొనుగోలు చేయవచ్చు. ఈ స్మార్ట్ ఫోన్ 720ఐ1604 పిక్సెల్ రిజల్యూషన్తో 6.67 అంగుళాల హెచ్‌డీ ప్లస్ ఎల్‌సీడీ డిస్ ప్లేతో వస్తుంది. 120 హెచ్‌జెడ్ వరకు రిఫ్రెష్ రేటుతో వచ్చే ఈ స్మార్ట్ ఫోన్ ఆక్టా-కోర్ మీడియాటెక్ డైమెన్సిటీ 6300 చిప్సెట్ ద్వారా శక్తిని పొందుతుంది. అలాగ ఈ ఫోన్ మెమరీను మైక్రో ఎస్‌డీ కార్డు ద్వారా 2 టీబీ వరకు విస్తరించుకోవచ్చు. ఈ స్మార్ట్ ఫోన్ హైబ్రిడ్ డ్యూయల్ సిమ్ సపోర్ట్‌తో వస్తుంది. రియల్ మీ సీ-75 స్మార్ట్ ఫోన్ 32 ఎంపీ ప్రధాన కెమెరా, 8 ఎంపీ సెల్ఫీ కెమెరాతో వస్తుంది. ఈ స్మార్ట్ ఫోన్ సైడ్-మౌంటెడ్ ఫింగర్ ప్రింట్ సెన్సార్, ఐపీ64 రేటింగ్‌తో వస్తుందిఈ స్మార్ట్ఫోన్ మిలిటరీ గ్రేడ్ సర్టిఫికేషన్‌తో వస్తుంది. 45 వాట్స్ ఫాస్ట్ ఛార్జింగ్ సపోర్ట్‌తో 6000 ఎంఏహెచ్ బ్యాటరీతో వస్తుంది.

## కోల్ ఇండియాకు రూ.9,593 కోట్ల లాభాలు


దేశంలోనే అతిపెద్ద బొగ్గు ఉత్పత్తిదారు కోల్ ఇండియా 2024-25 మార్చితో ముగిసిన నాలుగో త్రైమాసికం (క్యూ4)లో 12 శాతం వృద్ధితో రూ.9,593 కోట్ల నికర లాభాలు సాధించింది. ఇంతక్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో రూ.8,530 కోట్ల లాభాలు నమోదు చేసింది. ఆర్థిక సంవత్సరం 2024-25కు గాను తుది డివిడెండ్ కింద ప్రతీ ఈక్విటీ షేర్‌పై రూ.5.15 చెల్లించడానికి కోల్ ఇండియా బోర్డు నిర్ణయించింది. ఎజిఎం తర్వాత ఈ మొత్తాన్ని 30 రోజుల్లో చెల్లించనుంది. గడిచిన క్యూ4లో కంపెనీ మొత్తం వ్యయాలు రూ29,057 కోట్లకు పెరిగాయి. ఇంతక్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో రూ.28,950 కోట్లుగా నమోదయ్యాయి. 2024-25లో మొత్తంగా 781.05 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి చేసింది. ఇంతక్రితం 2023-24లో 773.65 మిలియన్ టన్నుల ఉత్పత్తి జరిగింది. బుధవారం ఎన్ఎస్ఇలో కోల్ ఇండియా షేర్ 1.6 శాతం పెరిగి రూ.384 వద్ద ముగిసింది.



## ఇంకా నగదే రారాజు

### సీఎంఎస్ ఇన్ఫో సిస్టమ్స్ నివేదిక వెల్లడి

డిజిటల్ చెల్లింపులు ఎంతగా పుంజుకున్నా మన దేశ ఆర్థిక వ్యవస్థలో ఇంకా నగదు హవా కొనసాగుతోంది. గత పదేళ్లలో, చలామణిలో ఉన్న కరెన్సీ నోట్ల (నగదు) పరిమాణం 157 శాతం, ఏటీఎంల సంఖ్య 32 శాతం, బ్యాంకు శాఖల సంఖ్య 36 శాతం పెరగడం ఇందుకు ఉదాహరణ. బ్యాంకు లు, ఆర్థిక సంస్థలకు నగదు నిర్వహణ సేవలు అందించే సీఎంఎస్ ఇన్ఫో సిస్టమ్స్ ఒక నివేదికలో ఈ విషయాలు వెల్లడించింది. గత ఆర్థిక సంవత్సరం (2024-25)లో దేశంలోని ఒక్కో ఏటీఎం నుంచి సగటున రూ.1.3 కోట్ల నగదు ఉపసంహరణలు (విత్‌డ్రాయల్స్) నమోదయ్యాయి. 2016-17 ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే ఇది రూ.28 లక్షలు ఎక్కువ. గత ఏడాది మార్చి నాటికి చూసినా మన దేశ వినియోగదారుల చెల్లింపుల లావాదేవీల్లో 60 శాతం నగదు ద్వారానే జరిగాయి. దక్షిణ భారత్‌తో పోలిస్తే ఉత్తర భారత్‌లో నగదు హవా మరింత ఎక్కువగా ఉంది. నిజానికి దక్షిణ భారత్‌లో గత ఆర్థిక సంవత్సరం (2024-25) ఏటీఎంల నుంచి విత్‌డ్రా చేసే నగదు పరిమాణం వృద్ధి రేటు తగ్గింది. తమిళనాడు, తెలంగాణల్లో జీరో వృద్ధి రేటు నమోదు కాగా, ఆంధ్రప్రదేశ్‌లో మైనస్ ఒక శాతం, కేరళలో మైనస్ 14 శాతం, కర్ణాటకలో మైనస్ రెం డు శాతం నమోదైంది.



# ఫైనల్లో భారత మహిళలు

మహిళల ముక్కోణపు వన్డే టోర్నమెంట్‌లో భారత్ ఫైనల్‌కు చేరుకుంది. బుధవారం సౌతాఫ్రికా మహిళలతో జరిగిన మ్యాచ్‌లో టీమిండియా 23 పరుగుల తేడాతో జయకేతనం ఎగుర వేసింది. ఈ విజయంతో భారత్ ఫైనల్‌కు దూసుకెళ్లింది. తొలుత బ్యాటింగ్ చేసిన టీమిండియా 50 ఓవర్లలో 9 వికెట్లకు 337 పరుగులు చేసింది. తర్వాత లక్షఛేదనకు దిగిన సౌతాఫ్రికా నిర్ణీత ఓవర్లలో ఏడు వికెట్లకు 314 పరుగులు మాత్రమే చేసి పరాజయం చవిచూసింది. ఈ ఓటమితో సౌతాఫ్రికా ఫైనల్ రేసు నుంచి వైదొలిగింది. ఇక ఆతిథ్య శ్రీలంక ఇప్పటికే తుది పోరుకు అర్హత సాధించింది. ఆదివారం భారత్‌శ్రీలంక జట్ల మధ్య ఫైనల్ సమరం జరునుంది. ఇక భారీ లక్షంతో బ్యాటింగ్‌కు దిగిన సౌతాఫ్రికా విజయం కోసం తీవ్రంగా శ్రమించింది. అన్నెరి దర్క్‌సెన్, కెప్టెన్ చోల్ ట్రియాన్ అద్భుత పోరాట పటిమతో భారత బౌలర్లను హడలెత్తించారు. కీలక ఇన్నింగ్స్‌తో అలరించిన అన్నెరి 80 బంతుల్లో ఐదు ఫోర్లు, రెండు సిక్సర్లతో 81 పరుగులు చేసింది. కెప్టెన్సీ ఇన్నింగ్స్ ఆడిన ట్రియాన్ 43 బంతుల్లోనే ఐదు సిక్సర్లు, 4 ఫోర్లతో 67 పరుగులు సాధించింది. ఇతర బ్యాటర్లలో మియానె స్మిత్ (39), తజ్మిన్ బ్రిట్స్ (26), షంగెస్ (36) పరుగులు చేసినా ఫలితం లేకుండా పోయింది. టీమిండియా బౌలర్లలో అమన్‌జోత్ కౌర్ మూడు, దీప్తి శర్మ రెండు వికెట్లను పడగొట్టారు. అంతకుముందు తొలుత బ్యాటింగ్ చేసిన భారత్‌కు ఆరంభంలోనే కష్టాలు మొదలయ్యాయి. ఓపెనర్ ప్రతిక రావల్ (1), వన్‌డౌన్‌లో వచ్చిన హర్లిన్ డియోల్ (4) సింగిల్ డిజిట్ స్కోరుకే వెనుదిరిగారు. కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ (28) కూడా విఫలమైంది. ఇక కీలక ఇన్నింగ్స్ ఆడిన స్మృతి మంధాన ఆరు ఫోర్లతో 51 పరుగులు సాధించింది. మరోవైపు జెమీమా రోడ్రిగ్, దీప్తి శర్మ చిరస్మరణీయ బ్యాటింగ్‌తో జట్టును ఆదుకున్నారు. ధాటిగా ఆడిన రోడ్రిగ్స్ 101 బంతుల్లోనే 15 ఫోర్లు, ఒక సిక్స్‌తో 123 పరుగులు చేసింది. దీప్తి శర్మ 10 ఫోర్లు, రెండు సిక్సర్లతో 93 పరుగులు సాధించింది. దీంతో టీమిండియా స్కోరు 337 పరుగులకు చేరింది.



## ఈ ఇద్దరిలో టెస్ట్ క్రికెట్‌లో టీమిండియాకు కాబోయే సారథి ఎవరు?



రోహిత్ శర్మ టెస్ట్ కెరీర్ ముగిసింది. బుధవారం టెస్ట్ ఫార్మాట్ నుంచి హిట్‌మన్ రిటైర్మెంట్ ప్రకటించాడు. ఇప్పుడు భారత జట్టు కెప్టెన్సీ బాధ్యతలు ఎవరికి అప్పగిస్తారనే చర్చ తెరపైకి వచ్చింది. ఇది ఇప్పుడు బీసీసీఐ, సెలక్షన్ కమిటీ ముందున్న అతిపెద్ద సవాల్. అయితే 33 ఏళ్ల వయస్సులో టెస్ట్ క్రికెట్ జట్టు సారథ్య బాధ్యతలు చేపట్టిన రోహిత్.. నాలుగేళ్ల పాటు జట్టును కెప్టెన్‌గా బాధ్యతలు కొనసాగించాడు. ఇక ఇప్పుడు రోహిత్ శర్మ రిటైర్మెంట్‌తో ఖాళీ అయిన సారథ్య స్థానాన్ని భర్తీ చేయాల్సిన సమయం వచ్చింది. ఈ ఎంపిక ఇప్పుడు బీసీసీఐకి పెను సవాలుగా మారింది. అయితే రోహిత్ రిటైర్మెంట్ ప్రకటిస్తే భారత జట్టు తదుపరి కెప్టెన్‌గా జస్ప్రీత్ బుమ్రాకే బాధ్యతలు అప్పగిస్తారని గత కొన్ని రోజులుగా క్రికెట్ అభిమానుల్లో చర్చ నడుస్తుంది. కానీ కొన్ని గాయాల వల్ల బుమ్రా నాలుగు నెలల పాటు ఆటకు దూరమవుతున్నట్టు తెలుస్తోంది. దీంతో ఇప్పట్లో అతనికి కెప్టెన్సీ బాధ్యతలు ఇచ్చే అవకాశాలు కనిపించడం లేదు. ఇకపోతే భారత జట్టు కెప్టెన్సీ రేసులో మరో ప్లేయర్ పేరు కూడా వినిపిస్తోంది. అతనే యువ ఆటగాడు శుభ్‌మన్ గిల్. గిల్ కూడా తన అద్భుత ప్రదర్శనతో టీమిండియాలో తనదైన ముద్రవేసుకున్నాడు. జట్టును కీలక సందర్భాల్లో అద్భుత విజయాలను అందించాడు. ఇక ఐపీఎల్‌లో కెప్టెన్‌గా తనకిచ్చిన బాధ్యతలను కూడా చక్కగా నిర్వర్తించాడు. జట్టును అతను నడిపించిన తీరు, జట్టు సభ్యులకు అతనిపై ఉన్న నమ్మకం, అతని కెప్టెన్సీపై గుజరాత్ యాజమాన్య ప్రశంసలు ఇవన్న అతని నాయకత్వ లక్షనాలకు నిదర్శనంగా నిలిచాయి. ఇక బీసీసీఐ కూడా గిల్‌ను భవిష్యత్ కెప్టెన్‌గా తీర్చిదిద్దాలని భావిస్తున్నట్టు పలు సందర్భాల్లో స్పష్టమైంది. అయితే గిల్ ఎంపికకు ఇక్కడ ఒక చిక్కు వచ్చి పడింది. విదేశాల్లో అతని ఆట తీరు అతనికి కెప్టెన్సీ అవకాశాలను దూరం చేసేట్టు కనిపిస్తోంది. స్వదేశీ గడ్డపై గిల్ నిలకడగా రాణిస్తున్నప్పటికీ.. విదేశాల్లో మాత్రం అతని ఆట తీరు ఆందోళకన కరంగా ఉంటుంది. భారత్ తరపున ఇప్పటి వరకు 32 టెస్టులు ఆడిన గిల్ 1893 పరుగులు చేశాడు. 35 సగటుతో 5 సెంచరీలు చేసిన గిల్ జట్టులో తన స్థానాన్ని ఫిక్స్ చేసుకున్నాడు. కానీ విదేశాల్లో ఆడిన మ్యాచ్‌లలో మాత్రం అంతగా రాణించలేక పోయాడు. విదేశాల్లో 13 టెస్టులు ఆడిన గిల్ కేవలం 649 పరుగులు మాత్రమే చేశాడు. ఇది అతని ఎంపిక అవకాశాలపై ప్రభావం చూపవచ్చు అని విశ్లేషకులు అంటున్నారు. అయితే ఇప్పటి వరకు టెస్ట్ క్రికెట్‌లో భారత్‌కు మూడు సార్లు కెప్టెన్‌గా వ్యవహరించిన బుమ్రా ఒక దానిలో విజయం సాధించి రెండింటిలో ఓటమి చవిచూశాడు. గాయం కారణంగా రోహిత్ దూరం కావడంతో ఇంగ్లండ్‌తో రీషెడ్యూల్ చేయబడిన ఐదవ టెస్ట్ మ్యాచ్‌కు తొలిసారి కెప్టెన్‌గా బుమ్రా వ్యవహరించాడు. ఆ తర్వాత ఆస్ట్రేలియాతో జరిగిన టెస్ట్‌లో సారథిగా వ్యవహరించి టీమిండియాకు విజయాన్ని అందించాడు. ఇక సిడ్నీలో జరిగిన టెస్ట్‌కు రోహిత్ దూరం కావడంతో కెప్టెన్‌గా బాధ్యతలు చేపట్టిన బుమ్రా..అదే మ్యాచ్‌లో గాయపడి జట్టుకు దూరమయ్యాడు. ఈ గాయం అతని కెప్టెన్సీ ఆశలను దూరం చేసింది.ఈ తరుణంలో భారత జట్టు కెప్టెన్ ఎంపిక బీసీసీఐకు తలనొప్పిగా మారింది.



## అత్యంత అథమ స్థితిలో మానవాభివృద్ధి ప్రగతి

మానవాభివృద్ధి పురోగతి అత్యంత అథమ స్థితిలో వుందని ఐక్యరాజ్య సమితి ఆందోళన వ్యక్తం చేసింది. గత 35 ఏళ్ళలో అత్యంత తక్కువ మొత్తంలో ప్రగతి నమోదైందని పేర్కొంది. ఐక్యరాజ్య సమితి అభివృద్ధి కార్యక్రమం (యుఎన్‌డిపి) మంగళవారం విడుదల చేసిన కొత్త నివేదిక ఈ మేరకు పేర్కొంది. ”2020–2021 మధ్య కాలంలో అసాధారణ రీతిలో సంక్షోభాలు నెలకొన్న నేపథ్యంలో సుస్థిర రీతిలో కోలుకోవడానికి బదులుగా పురోగతి అనేది అసాధారణంగా బలహీనపడింది.” అని యుఎన్ చీఫ్ ఆంటానియో గుటెరస్ డిప్యూటీ ప్రతినిధి ఫర్హాన్ హక్ మీడియా సమావేశంలో వ్యాఖ్యానించారు. ”కృత్రి మేథస్సు (ఎఐ) యుగంలో ప్రజలు, అవకాశాలు : ఒక ఎంపిక” అనే శీర్షికతో వెలువడిన 2025 మానవాభివృద్ధి నివేదికను ఉటంకిస్తూ ఆయన మాట్లాడారు. 2024 సంవత్సరానికి పెట్టుకున్న అంచనాలు చూసినట్లైతే ప్రపంచవ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో మానవాభివృద్ధి సూచిక (హెచ్‌డిఐ)పై ప్రగతి స్తంభించిపోయిందని వెల్లడవుతోంది. ఇలా మందగించిన, స్తంభించిన ప్రగతి ఒక ‘కొత్త సాధారణ’ పరిస్థితిగా మారినట్లైతే ఇక ప్రపంచం ఏ మాత్రమూ సురక్షితంగా వుండబోదు. మరింత విభజనకు గురవుతుంది. మరింత ఆర్థిక, పర్యావరణపరమైన షాక్‌లు తగిలే అవకాశం వుందని యుఎన్‌డిపి అడ్మినిస్ట్రేటర్ ఆచిమ్ స్టెయినర్ పేర్కొన్నారు. ఆరోగ్య, విద్యా రంగాల్లో సాధించిన విజయాలు, ఆదాయ స్థాయిలతో సహా పలు ప్రామాణికా రంగాల్లో నెలకొన్న అభివృద్ధి ప్రగతిని ఆ నివేదిక విశ్లేషించింది. మానవాభివృద్ధి సూచిక తక్కువగా వున్న దేశాలు, అధికంగా వున్న దేశాల మధ్య అసమానతలు వరుసగా నాల్గవ ఏడాది కూడా విస్తరించాయని నివేదిక తెలియచేసింది. అత్యంత తక్కువగా వున్న హెచ్‌డిఐని కలిగి వున్న దేశాలకు అభివృద్ధి సవాళ్ళనేవి అత్యంత తీవ్రంగా మారాయని, వాణిజ్య ఉద్రిక్తతలతో ఈ పరిస్థితి మరింత దారుణంగా తయారైందని నివేదిక పేర్కొంది. దీనివల్ల రుణ సంక్షోభం పెచ్చరిల్లుతుందని, నిరుద్యోగిత పెరుగుతుందని పేర్కొంది.



## టెస్టులకు గుడ్‌బై రోహిత్ అనూహ్య నిర్ణయం

టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ బుధవారం సంచలన నిర్ణయం తీసుకున్నాడు. టెస్టు క్రికెట్ నుంచి తప్పుకుంటున్నట్టు ప్రకటించాడు. ఇప్పటికే అంతర్జాతీయ టి20కి రోహిత్ వీడ్కోలు పలికిన సంగతి తెలిసిందే. తాజాగా టెస్టుల నుంచి కూడా తప్పుకున్నాడు. ఇక వన్డేల్లో మాత్రమే రోహిత్ టీమిండియాకు ప్రాతినిథ్యం వహించనున్నాడు. కొంతకాలంగా రోహిత్ టెస్టులకు వీడ్కోలు పలుకుతాడని జాతీయ మీడియాలో వార్తలు వినవస్తున్నాయి. వీటిని నిజం చేస్తూ హిట్‌మ్యాన్ సంప్రదాయ టెస్టు ఫార్మాట్‌కు గుడ్‌బై చెప్పేశాడు. రోహిత్ 67 టెస్టుల్లో టీమిండియాకు ప్రాతినిథ్యం వహించాడు. అతని సారథ్యంలో భారత్ ఒక సారి ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ట్రోఫీలో ఫైనల్‌కు చేరింది. నవంబర్ 6, 2013న కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్‌లో వెస్టిండీస్‌తో జరిగిన మ్యాచ్ ద్వారా రోహిత్ శర్మ టెస్టు క్రికెట్‌కు శ్రీకారం చుట్టాడు. ఇక కిందటి ఏడాది డిసెంబర్‌లో మెల్‌బోర్న్‌లో ఆస్ట్రేలియాపై చివరి టెస్టు మ్యాచ్ ఆడాడు. సుదీర్ఘ రోజుల పాటు సాగిన టెస్టు క్రికెట్ కెరీర్‌లో రోహిత్ ఎన్నో చిరస్మరణీయ రికార్డులను సాధించాడు. తొలి మ్యాచ్‌లోనే సెంచరీ సాధించి సత్తా చాటాడు. రోహిత్ కెరీర్‌లో మొత్తం 67 టెస్టు మ్యాచ్‌లలో భారత్ తరఫున బరిలోకి దిగాడు. ఈ క్రమంలో 116 ఇన్నింగ్స్‌లు ఆడి 4302 పరుగులను సాధించాడు. 40.58 సగటుతో రోహిత్ ఈ పరుగులు నమోదు చేశాడు. ఇందులో 12 సెంచరీలు, ఒక డబుల్ సెంచరీ, మరో 18 అర్ధ సెంచరీలు ఉన్నాయి. టెస్టుల్లో రోహిత్ అత్యధిక స్కోరు 212 పరుగులు. టెస్టుల్లో రోహిత్ 473 ఫోర్లు, 88 సిక్సర్లు కొట్టాడు. భారత క్రికెట్‌కు లభించిన అత్యుత్తమ క్రికెటర్లలో రోహిత్ ఒకడిగా పేరు తెచ్చుకున్నాడు. అతని సారథ్యంలో భారత్ టి20 ప్రపంచకప్ గెలుచుకుంది. వన్డే వరల్డ్‌కప్‌లోనూ ఫైనల్‌కు చేరింది. ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్‌లో కూడా జట్టును ఫైనల్‌కు చేర్చాడు. టీమిండియాకు ప్రాతినిథ్యం వహించడాన్ని జీవింతంలోనే అత్యంత అరుదైన గౌరవంగా భావిస్తానని రోహిత్ శర్మ పేర్కొన్నాడు. టెస్టు క్రికెట్‌లో కెప్టెన్‌గా, బ్యాటర్‌గా తన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించేందుకు ప్రయత్నించానని తెలిపాడు. సుదీర్ఘ ఫార్మాట్‌లో ఆడడం ఎంతో సంతృప్తి ఇచ్చిందన్నాడు. ఇన్నాళ్లు తనకు మద్దతుగా నిలిచిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపాడు. కాగా, టెస్టు క్రికెట్ నుంచి తప్పుకుంటున్నట్టు రోహిత్ బుధవారం సోషల్ మీడియా వేదికగా ప్రకటించాడు. తన నిర్ణయం తక్షణమే అమల్లోకి వస్తుందని పేర్కొన్నాడు. ఇదిలావుంటే కొంతకాలంగా రోహిత్ సారథ్యంలో టీమిండియా టెస్టుల్లో వరుస ఓటములను చవిచూసింది. సొంత గడ్డపై న్యూజిలాండ్‌తో జరిగిన మూడు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌లో వైట్‌వాష్‌కు గురైంది. అంతేగాక ఆస్ట్రేలియాలో జరిగిన బోర్డర్‌గవాస్కర్ ట్రోఫీలోనూ ఘోర పరాజయం చవిచూసింది. ఇలాంటి పరిస్థితుల్లో రోహిత్‌ను టెస్టు కెప్టెన్సీ నుంచి తప్పిస్తారనే వార్తలు వినవించాయి. ఈ ఊహాగానాలు నిజం కాక ముందే రోహితే టెస్టుల నుంచి తప్పుకోవాలని నిర్ణయించడం విశేషం.


## కోల్‌కతాపై చెన్నై రెండు వికెట్ల తేడాతో గెలుపు

ప్లే–ఆఫ్స్ రేసులో నిలవాలంటే తప్పక గెలవాల్సిన మ్యాచ్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్ బ్యాటర్లు తడబడ్డారు. ప్లే–ఆఫ్స్ రేసునుంచి ఇప్పటికే నిష్క్రమించిన చెన్నై సూపర్ కింగ్స్ చేతిలో రెండు వికెట్ల తేడాతో అనూహ్యంగా ఓటమిపాలై.. కోల్‌కతా ప్లే–ఆఫ్స్ ఆశలను మరింత సంక్లిష్టం చేసుకోగా.. చెన్నై సూపర్ కింగ్స్ ఖాతాలో మూడో విజయం నమోదైంది. టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన కోల్‌కతా నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 179 పరుగులు చేయగా.. ఆ లక్ష్యాన్ని చెన్నై జట్టు 19.4ఓవర్లలో 8వికెట్లు కోల్పోయి సునాయాసంగా ఛేదించింది. కెప్టెన్ అజింక్య రహానే (48బీ 33బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్సర్లు) టాప్ స్కోరర్‌గా నిలిచాడు. టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ ఎంచుకున్న కెకెఆర్ ఇన్నింగ్స్‌కు శుభారంభం దక్కలేదు. ఓపెనర్ రహ్మానుల్లా గుర్బాజ్(11) త్వరగానే పెవిలియన్ చేరాడు. అనంతరం వచ్చిన సునీల్ నరైన్ (26, 17బంతుల్లో 4ఫోర్లు, సిక్సర్) దూకుడుగా ఆడినా, నూర్ అహ్మద్ బౌలింగ్‌లో స్టంపౌట్ అయ్యాడు. ఆ తర్వాత క్రీజులోకి వచ్చిన రఘువంశీ(1) కూడా నిరాశపరిచాడు. ఒక దశలో 71 పరుగులకే 3 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడిన కేకేఆర్‌ను కెప్టెన్ రహానే ఆదుకున్నాడు. అతనికి ఆండ్రీ రస్సెల్ (38, 21 బంతుల్లోబీ 4 ఫోర్లు, 3 సిక్సర్లు), మనీష్ పాండే (36 నాటౌట్, 28 బంతుల్లోబీ ఫోర్, సిక్సర్) తోడవడంతో జట్టు స్కోరు 150 పరుగులు దాటింది. రహానే అర్ధశతకానికి చేరువలో రవీంద్ర జడేజా బౌలింగ్‌లో కాన్వేకు క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. చివర్లో రింకూ సింగ్ (9) వేగంగా ఆడే ప్రయత్నంలో నూర్ అహ్మద్ బౌలింగ్‌లోనే ఔటయ్యాడు. రమణ్‌దీప్ సింగ్ (4 నాటౌట్) అజేయంగా నిలిచాడు. చెన్నై సూపర్ కింగ్స్ బౌలర్లలో నూర్ అహ్మద్ అద్భుతంగా బౌలింగ్ చేసి నాలుగు కీలక వికెట్లు పడగొట్టాడు. అన్షుల్ కాంభోజ్, రవీంద్ర జడేజా చెరో వికెట్ దక్కించుకున్నారు.



## శ్రీకాంత్, అస్మిత్ శుభారంభం

తైపీ ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నీలో భారత్‌కు మిశ్రమ ఫలితాలు దక్కాయి. పురుషుల సింగిల్స్‌లో కిదాంబి శ్రీకాంత్, అస్మిత్ శెట్టి, మన్నేపల్లి శు భారంభం చేయగా.. మైస్నమ్, సుబ్రహ్మణ్యం తొలిరౌండ్‌లోనే ఇంటిదారి పట్టారు. బుధవారం జరిగిన తొలిరౌండ్ పోటీలో శ్రీకాంత్ 21–16, 21–15తో సుబ్రహ్మణ్యంపై, అస్మిత్ శెట్టి 21–17, 21–18తో చెన్ లీ(తైపీ)పై విజయం సాధించారు. ఇక మన్నేపల్లి 21–17, 19–21, 21–12తో వాంగ్వా(జపాన్)పై గెలుపొందగా.. మైస్నమ్ 21–23, 12–21తో కెనడాకు చెందిన యంగ్ చేతిలో ఓటమిపాలయ్యాడు. ఇక మహిళల సింగిల్స్‌లో హుడా సంచలనం సృష్టించింది. భారత్‌కే చెందిన అనుపమ ఉపాధ్యాయపై 21–13, 21–17తో విజయం సాధించి రెండోరౌండ్‌కు చేరింది. మరో పోటీలో ఆకర్షి కశ్యప్ 9–21, 12–21తో యంగ్(తైపీ) చేతిలో, అన్మోల్ ఖర్బ్ 17–21, 12–21తో నితిక్రరు(ఇండోనేషియా) చేతిలో ఓటమిపాలయ్యారు.



# ఈ రూమర్ ఎక్కడ పుట్టింది



ఎంత పెద్ద స్టార్ అయినా రాజమౌళి సినిమాలో నటించేటప్పుడు వేరే ఆలోచనలు చేయడం, ఇతర స్క్రిప్ట్ లు వినడం కానీ చేయరు. ఇదేమి జక్కన్న కండీషన్ కాకపోయినా ప్రాజెక్ట్ లో జరిగే ఆలస్యంతో పాటు ఇతర విషయాల పట్ల డైవర్షన్ రాకూడదనే ఉద్దేశంతో హీరోలు వేరే నెరేషన్లకు దూరంగా ఉంటారు. చాలా అరుదుగా మినహాయింపు లభిస్తుంది. ఆర్ఆర్ఆర్ టైంలో రామ్ చరణ్ కు ఆచార్యలో నటించే ఛాన్స్ దొరకడం అలాంటిదే. ప్రస్తుతం ఎస్ఎస్ఎంబి 29తో బిజీగా ఉన్న మహేష్ బాబు ఇటీవలే సమ్మర్ బ్రేక్ తీసుకున్న సంగతి తెలిసిందే. ఎండలు మరీ ఎక్కువగా ఉండటంతో ఓ నెల ప్యాకప్ చెప్పారు. ఈ క్రమంలో ఎస్ఎస్ఎంబి 30కి రంగం సిద్ధమవుతోందనే పుకారు ఫ్యాన్స్ మధ్య హాట్ టాపిక్ గా మారింది. పెద్ది దర్శకుడు బుచ్చిబాబు మహేష్ కు ఒక లైన్ వినిపించాడని, దాన్ని డెవలప్ చేసే పనిలో ఉన్నాడని వాటి సారాంశం. అయితే ఇది నిజం కాదు. ఎందుకంటే పెద్ది తప్ప వేరే ప్రపంచం లేకుండా ఉంటున్న బుచ్చిబాబు దగ్గర వేరే కథలున్నాయి కానీ ఇప్పటికిప్పుడు వాటి మీద పని చేసే ఉద్దేశంలో తను ఎంత మాత్రం లేడు. పైగా పెద్ది తనకు లైఫ్ టైం ఆపర్చునిటీ. ప్రతి విషయంలో వెయ్యి రెట్లు ఎక్కువ జాగ్రత్త తీసుకుంటున్నాడు. ఇలాంటి పరిస్థితిలో ఇంకో హీరో దగ్గరికి వెళ్లేంత తీరిక ఎంత మాత్రం లేదు. ఇక మహేష్ బాబు సంగతి సరేసరి. ఎస్ఎస్ఎంబి 29 ఎప్పుడు పూర్తవుతుందో తెలియదు. అసలు ఒక భాగమా లేక సీక్వెల్ ఉంటుందా అనే క్లారిటీ లేదు. ఎంతలేదన్నా దీనికి రెండు సంవత్సరాల కనీస సమయం పడుతుంది. అప్పటిదాకా మహేష్ ఎవరిని కలిసే ఆసక్తి కూడా చూపించకపోవచ్చు.

# ట్రెండ్ అవుతున్న వింటేజ్ క్లాసిక్



ఈ మధ్య రీ రిలీజులకు పెద్దగా ఆదరణ దక్కడం లేదు. అందులోనూ ముప్పై నలభై సంవత్సరాల క్రితం వచ్చిన వాటిని మళ్ళీ థియేటర్లలో చూసేందుకు వింటేజ్ ఫ్యాన్స్ ఇష్టపడుతున్నారు కానీ ఇప్పటి మూవీ లవర్స్ కాదు. అందుకే ఆదిత్య 369కు ఎంత మంచి ప్రమోషన్లు చేసినా ఆశించిన స్థాయిలో ఆదరణ దక్కలేదు. ఈ నేపథ్యంలో జగదేకవీరుడు అతిలోకసుందరిని ఎలా రిసీవ్ చేసుకుంటారనే అనుమానం జనంలో లేకపోలేదు. అయితే మెల్లగా ఈ వింటేజ్ క్లాసిక్ బుక్ మై షో ట్రెండ్స్ లోకి వచ్చేసింది. గత ఇరవై నాలుగు గంటల్లో 6 వేల దాకా టికెట్లు అమ్ముడుపోయి శుభ శకునాలనే చూపిస్తోంది. ఇది మరీ పెద్ద నెంబర్ కాకపోయినా రేపటి కొత్త రిలీజులు శ్రీవిష్ణు సింగిల్, సమంత శుభం కన్నా ముందుగా ట్రెండింగ్ లో రావడం విశేషమే. వైజయంతి మూవీస్ చేస్తున్న ప్రమోషన్లు దానికి దోహదం చేస్తున్నాయి. క్రమం తప్పకుండ ప్రోమోలు వదలడం, కౌంట్ డౌన్ పోస్టర్లు, చిరంజీవి రాఘవేంద్రరావుతో సుమ చేసిన ప్రత్యేక ఇంటర్వ్యూ, రీ స్టోరేషన్ కోసం టీమ్ పడిన కష్టాలతో కూడిన ఒక వీడియో ఇవన్నీ ఆసక్తి పెంచేందుకు దోహదం చేశాయి. 1990 మే 9 రిలీజైన జగదేకవీరుడు అతిలోకసుందరి సరిగ్గా ముప్పై అయిదు సంవత్సరాల తర్వాత తిరిగి అదే డేట్ కి విడుదల కానుండటం అభిమానులకు స్పెషల్ మెమరీ అవుతోంది. హైదరాబాద్ లో సుదర్శన్, భ్రమరాంబ తదితర సింగల్ స్క్రీన్ల మార్నింగ్ షోలు ఆల్రెడీ హౌస్ ఫుల్ అయ్యాయి. ప్రసాద్ పిసిఎక్స్ స్క్రీన్లో నాలుగు 3డి షోలు వేస్తే ఫాస్ట్ ఫిల్లింగ్ కనిపిస్తోంది. పలు చోట్ల స్టాండీస్ పెట్టి వాటి ముందు జనాలు ఫోటోలు తీసుకుని జ్ఞాపకంగా ఉంచుకునేలా చేసిన ఏర్పాట్లు సోషల్ మీడియాలో పబ్లిసిటీ తీసుకొస్తున్నాయి.

# క్రేజీ దర్శకుడు హీరో అయితే ఎలా

సౌత్ దర్శకుల్లో రాజమౌళి, సుకుమార్, త్రివిక్రమ్ తర్వాత అంతకన్నా తక్కువో ఎక్కువో స్టార్ డం తెచ్చుకున్న వాళ్లలో లోకేష్ కనగరాజ్ ది మొదటి పేరు. తీస్తున్నది తమిళ సినిమాలే అయినా తెలుగులోనూ విపరీతమైన ఫాలోయింగ్ సంపాదించుకున్నాడు. ఇతని రేంజ్ ఎంతంటే నిన్న కూలి చిన్న టీజర్ వదిలితే అందులో నాగార్జున బ్యాక్ షాట్ గురించి సోషల్ మీడియా మొత్తం మాట్లాడుకునేంత. పాత కథలనే తనదైన స్టైలిష్ టేకింగ్ తో మాస్ ఎలివేషన్లతో పైసా వసూల్ చేయించే ఈ కమర్షియల్ దిగ్గజం త్వరలో హీరో కాబోతున్నాడనే వార్త అభిమానులను ఖంగారు పెడుతోంది. చెన్నై టాక్ చూస్తే నిజమే అనిపిస్తోంది. ధనుష్ తో కెప్టెన్ మిల్లర్ తీసిన అరుణ్ మాతేశ్వరన్ డైరెక్షన్లో హీరోగా లోకేష్ డెబ్యూ జరగనుందని లేటెస్ట్ అప్డేట్. నిజానికి దర్శకులు కథానాయకులుగా మారడం చాలాసార్లు జరిగింది. కానీ సక్సెస్ అయిన వాళ్ళు తక్కువ. మంచి ఊపు మీదున్న టైంలో ఎస్వి కృష్ణారెడ్డి హీరోగా కనిపించాలనే తాపత్రయంతో వరస ఫ్లాపులు చూసి కెరీర్ ని త్వరగా ముగించుకున్నారు. వివి వినాయక్ తో నిర్మాత దిల్ రాజు అలాంటి ప్రయత్నమే చేయబోయి ప్రకటన ఇచ్చాక మానుకున్నారు. గతంలో దాసరి, భాగ్యరాజ్, ఉపేంద్ర లాంటి ఒకరిద్దరు మాత్రమే సక్సెస్ చవిచూశారు. గౌతమ్ మీనన్. సెల్వ రాఘవన్ ఆర్టిస్టులుగా సెటిలయ్యారు. అయినా వందల కోట్ల బడ్జెట్ లతో మల్టీస్టారర్లు తీస్తున్న టైంలో లోకేష్ కి ఇలాంటి ఆలోచన ఎందుకు వచ్చిందోనని ఫాన్స్ ఫీలవుతున్నారు. అయినా తన ప్రయత్నం ఇదే మొదటిసారి కాదు. గతంలో శృతి హాసన్ తో కలిసి ఒక వీడియో సాంగ్ చేశాడు.



# శ్రీవిష్ణుకు షాకిచ్చిన బ్లాక్ బస్టర్ క్లైమాక్స్

కొన్ని సినీ సిత్రాలు విచిత్రంగా ఉంటాయి. అవి సదరు హీరోలు దర్శకులు చెప్పినప్పుడే బయటికి వస్తాయి. అలాంటిదే ఇది. ఎల్లుండి విడుదల కాబోతున్న సింగిల్ ప్రమోషన్లలో భాగంగా శ్రీవిష్ణు మా ప్రతినిధికి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఒక ఆసక్తికరమైన విషయం బయట పడింది. 2021లో రిలీజైన అర్జున ఫాల్గుణ ఎంత పెద్ద డిజాస్టరో తెలిసిందే. ఫన్ ప్లస్ క్రైమ్ థ్రిల్లర్ గా దీని మీద రిలీజ్ కు ముందు మంచి అంచనాలు ఉండేవి. కానీ వాటిని అందుకోలేక బాక్సాఫీస్ దగ్గర తుస్సుమంది. అయితే దీనికి ముందు అనుకున్న ఇంట్రో, క్లైమాక్స్ ఎపిసోడ్స్ వేరు. వాటిని మార్చుకున్నారు. తీరా చూస్తే అవే పెద్ద మైనస్ అయ్యాయి. కట్ చేస్తే తొమ్మిది నెలల తర్వాత ఒక బ్లాక్ బస్టర్ వచ్చింది. ఊహించని విధంగా అర్జున ఫాల్గుణ కోసం ఏదైతే క్లైమాక్స్ అనుకున్నారో దాంట్లో అచ్చంగా అదే ఉంది. ఆ సినిమా సక్సెస్ లో అది చాలా కీలక పాత్ర పోషించింది. దీంతో శ్రీవిష్ణు టీమ్ షాక్ అయ్యింది. అంత క్వాలిటీగా, రిచ్ గా తాము తీయకపోయినా ఆర్టిస్టుల పెర్ఫార్మన్స్ తో తాము తీసింది చాలా బాగా వచ్చిందని, కానీ తర్వాత మార్చుకోవడం దెబ్బ కొట్టిందని వివరించాడు. ఒకవేళ ఒరిజినల్ గా అనుకున్న దానికే కట్టుబడి ఉంటే ఫలితం మారేదేమో అని చెప్పుకొచ్చాడు. పేరు చెప్పలేదు కానీ శ్రీవిష్ణు చెప్పిన క్లూస్ ని బట్టి చూస్తే అది కాంతార అయ్యుండొచ్చు. రెండు కథలు ఒకటే కాకపోయినా హీరో సరైన బాధ్యత లేకుండా బలాదూర్ గా తిరగడమనే పాయింట్ కొంచెం దగ్గరగా ఉంది. బహుశా అర్జున్ ఫాల్గుణకు తొలుత అనుకున్న ట్రీట్ మెంట్ కి ఫాంటసీ టచ్ ఉందేమో. అయినా క్లైమాక్స్ సంగతి పక్కనపెడితే ఈ సినిమాలో మిగిలిన అంశాలు కూడా ఏమంత ప్లస్ కాలేకపోయాయి.



# కబుర్లన్నీ చెప్పి ఇదేంటి అమీర్ సాబ్

ఇటీవలే జరిగిన ఒక ఈవెంట్ లో అమీర్ ఖాన్ మాట్లాడుతూ థియేటర్ ఓటిటి మధ్య ఇప్పుడున్న గ్యాప్ సరిపోదని నాలుగు వారాల నుంచి రెండు నెలల మధ్యలోనే కొత్త సినిమాలు డిజిటల్ లో వస్తుంటే ప్రేక్షకులు టికెట్లు ఎందుకు కొంటారని చెప్పుకొచ్చాడు. అంతేకాదు ఇండియాలో స్క్రీన్లు చాలట్లేదు, జపాన్ చైనా తరహాలో వేలాదిగా కొత్తవి అందుబాటులోకి రావాలని అన్నాడు. వినడానికి ఇదంతా బాగానే ఉంది కదా, అమీర్ కున్న దూరాలోచనకు అందరూ సూపర్ అనుకున్నారు. తీరా చూస్తే కబుర్లు చెప్పేందుకు తప్ప పాటించడానికి కాదనేలా ఉంది అమీర్ ఖాన్ వ్యవహారం. బాలీవుడ్ మీడియా అదే చెబుతోంది.జూన్ 20 విడుదల కాబోతున్న సితారే జమీన్ పర్ ఎనిమిది వారాల థియేటర్ రన్ తర్వాత యూట్యూబ్ లో పే పర్ వ్యూ మోడల్ లో రిలీజ్ చేసే ఆలోచన సీరియస్ గా చేస్తున్నారట. అంటే ఓటిటిలకు అమ్మకుండా తనకే ప్రతి రూపాయి వచ్చే ప్లాన్ అన్నమాట. ఇది చాలా పెద్ద రిస్క్. ఎందుకంటే కట్టుదిట్టమైన ఫైర్ వాల్స్ ఉండే అంతర్జాతీయ ఓటిటిలనే వదలకుండా పైరసీ చేస్తున్నారు చోరులు. అలాంటిది యూట్యూబ్ లో పెడితే ఊరుకుంటారా. అసలే ఇది హెచ్డి పైరసీ ట్రెండ్. రిలీజైన రోజు సాయంత్రానికే అదిరిపోయే ప్రింట్లు ఆన్ లైన్ లో ప్రత్యక్షం అవుతున్నాయి. అలాంటప్పుడు అమీర్ ది తెలివైన ఆలోచన కాదు. సరే ఆయన సినిమా ఆయన ఇష్టం అనుకున్నా మరి వేవ్స్ 2025లో అన్నేసి నీతిబోధలు చేయడం ఎందుకనేదే అసలు ప్రశ్న. లాల్ సింగ్ చద్దాతో బాగా డిస్టర్బ్ అయిన అమీర్ ఖాన్ ఆశలన్నీ సితారే జమీన్ పర్ మీదే ఉన్నాయి. ఆర్ఎస్ ప్రసన్న దర్శకత్వంలో రూపొందిన ఈ ఎమోషనల్ యూత్ డ్రామా తనకు పూర్వ వైభవం తెస్తుందని నమ్ముతున్నాడు.



# బన్నీకు ముందు డబుల్ సాహసం చేసిన హీరోలు



అట్లీ దర్శకత్వంలో రూపొందబోయే అల్లు అర్జున్ 22 షూటింగ్ త్వరలోనే ప్రారంభం కానుంది. స్క్రిప్ట్ లాక్ చేసిన టీమ్ ప్రస్తుతం ప్రీ ప్రొడుక్షన్ పనుల్లో బిజీగా ఉంది. పాత్రల ప్రాధాన్యతకు అనుగుణంగా చిన్నా పెద్ద కలిపి ఇందులో అయిదుగురు హీరోయిన్లు ఉంటారనే టాక్ బలంగా వినిపిస్తోంది. ఇదిలా ఉండగా ఈ ప్యాన్ ఇండియా మూవీలో బన్నీ హీరో, విలన్ గా డ్యూయల్ రోల్ చేయబోతున్నట్టు వస్తున్న అప్డేట్ అభిమానులను ఎగ్జైట్ చేస్తోంది. అధికారికంగా ప్రకటించలేదు కానీ గతంలోనే వచ్చిన ఈ లీక్ దాదాపు నిజమే. అయితే ఇలా నాయకుడు, ప్రతినాయకుడిగా రెండు క్యారెక్టర్స్ పోషించే సాహసం చేసిన హీరోలు గతంలోనూ ఉన్నారు.మచ్చుకు కొన్ని చూద్దాం. సూర్య (24), కమల్ హాసన్ (అభయ్), కృష్ణ (మానవుడు దానవుడు), బాలకృష్ణ (సుల్తాన్), రజనీకాంత్ (రోబో), విజయ్ (గోట్ గ్రేటెస్ట్ అఫ్ ఆల్ టైం), ఫ్యాన్ (షారుఖ్ ఖాన్), శోభన్ బాబు (జగన్) ముఖ్యమైన ఉదాహరణలుగా చెప్పుకొచ్చు. ఇవన్నీ డబుల్ ఫోటో సినిమాలే. కాకపోతే అధిక శాతం బ్లాక్ బస్టర్లు కాలేకపోయాయి. రోబో ఒకటే ఇండస్ట్రీ రికార్డులు సృష్టించింది. ఇప్పుడు మళ్ళీ అల్లు అర్జున్ ఈ లిస్టులో చేరబోతున్నాడు. సై ఫై జానర్ కాబట్టి విలన్ పాత్ర డిజైనింగ్ ఊహకందని రీతిలో ఉంటుందని తెలిసింది. గెటప్ షాక్ ఇచ్చేలా దర్శకుడు అట్లీ డిజైన్ చేసుకున్న తీరు అబ్బురపరచడం ఖాయమంటున్నారు. 2026 విడుదలను లక్ష్యంగా పెట్టుకున్న ఈ విజువల్ గ్రాండియర్ కోసం అంతర్జాతీయ సంస్థలు పని చేస్తున్నాయి. సూపర్ హీరో కాన్సెప్ట్ ని అంతర్లీనంగా తీసుకుని దానికి తనదైన శైలి కమర్షియల్ ట్రీట్ మెంట్ ఇవ్వబోతున్నాడు అట్లీ. పుష్ప తర్వాత చేస్తున్న సినిమా కావడంతో బన్నీ సైతం చాలా జాగ్రత్తగా అన్ని విషయాలు దగ్గరుండి చూసుకుంటున్నాడు. ఇంకో మెయిన్ విలన్ ఎవరనేది మాత్రం గుట్టుగా ఉంచుతున్నారు. విదేశీ నటుడిని తీసుకునే ప్లాన్ లో ఉన్నారట. అదెవరనేది తెలియాల్సి ఉంది. ఐకాన్ స్టార్ కెరీర్ లోనే అత్యంత భారీ బడ్జెట్ తో సన్ పిక్చర్స్ దీన్ని నిర్మించబోతోంది. 500 కోట్ల పైమాటేనని టాక్.

# టెర్రరిజం, దేశ భక్తి నేపథ్యంలో..

రవి ప్రకాష్ రెడ్డి, సమీర్ దత్త, టేస్టీ తేజ, పల్లవి, రమ్యా రెడ్డి తదితరులు ప్రధాన పాత్రల్లో పాల్యం శేష మ్మ, బసిరెడ్డి సమర్పణలో అరుణ కు మారి ఫిలింస్ బ్యానర్‌పై రూపొందిన చిత్రం '6 జర్నీ'. బసీర్ ఆలూరి దర్శకత్వంలో పాల్యం రవి ప్రకాష్ రెడ్డి ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ఈ చిత్రాన్ని శుక్రవారం రిలీజ్ చేయబోతున్నారు. ఈ సందర్భంగా దర్శకుడు బసీర్ మాట్లాడుతూ "ఈ సినిమా ఆరుగురి జీవిత ప్రయాణం. గోవా ట్రిప్‌ను ఎంజాయ్ చేసి సూసై డ్ చేసుకోవాలని అనుకునే ఓ బ్యాచ్ కథే '6జర్నీ'. అలాంటి వా రి ప్రయాణంలో ఎదురైన పరిస్థితులు ఏంటి? అన్నది ఈ సిని మా కథ. సమీర్, పల్లవి జంట అద్భుతంగా నటించింది. కొత్త అబ్బాయి విలన్‌గా అభిరాం చక్కగా నటించారు. కొత్త మ్యూజిక్ డైరెక్టర్, కొత్త ఫైట్ మాస్టర్ ఇలా అందరూ అద్భుతంగా పని చే శారు. మ్యూజిక్ డైరెక్టర్ ఎంఎన్ సింహా మంచి పాటల్ని ఇచ్చా రు. మంచి సంగీతం, మంచి పాటలు ఉన్నాయి. క్లైమాక్స్ చాలా గొప్పగా ఉంటుంది. శ్రీరాముడు పుట్టిన నేల మీద ఉగ్రవాదులు దాడి చేయడం ఏంటి? ఇక్కడ యువత ఎలా పోరాడాలి అంటూ దేశ భక్తిని రేకెత్తించేలా క్లైమాక్స్‌ను అద్భుతంగా తెరకెక్కించాం. ప్రస్తుతం ఉన్న పరిస్థితులకు తగ్గట్టుగా క్లైమాక్స్ ఉంటుంది. సినిమా పూర్తిగా టెర్రరిజం మీదే నడుస్తుంది"అని అన్నారు.

HEAD OFFICE FLAT NO 101 2ND FLOOR SADGURU APTS BEHIND BAZAR THARANKA SEC BAD 500017,
HYDERABAD TELANGANA STATE OFFICE
PHONE NAMBER 9603437744, 7729045143,9441015254,7893948284 EMAIL : JAIBHEEMTVINDIA@GMAIL. COM, WEBSITE: WWW.JAIBHEE,TV.COM